Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 13-9-43 No. 138

జపానుసేనలు సాలమువా వదిలివెట్టివెళ్లినవి

లండను, సెప్టెంబరు 12:—

నైరృతి పెసిఫికు మిత్రకార్యాలయ ప్రకటన యిట్లు దెలుపుచున్నది. జపాను సేనలు సాలమోవాను వదిలి పోతున్నవి. అనేక శవాలను ఎక్కువ యుద్ధసామగ్రిని వారు వదిలి పోయిరి.

దక్షిణముగానుండిన మిత్రసేనలు శనివారంనాడు శత్రురక్షణశ్రేణి భేదించి లోనికి చొచ్చెను. జపానుసేన హతమార్చబడెను. శత్రుసేనలు తొందరగా పారిపోతున్నవి. వాటిని మన సేనలు వెంటాడుచున్నవి. ఫాన్సిస్కానదీ ముఖమువరకు కోస్తాప్రదేశము మిత్రసేనల ఆక్రమణలోనున్నది. సాలమోవాకు ఉత్తరమున ఒక మైలువరకు మాడా మన సేనల వత్తిడి యున్నది.

ఆ ప్రదేశంలో మనసేనలు శత్రురక్షణల పై వత్తిడి ఎక్కువచేస్తున్నవి.

శత్రుస్థావరాలపై విమానదాడులు

మిత్రవిమానాలు కహిలీ శత్రువిమానాశ్రయాన్ని బాంబుచేసి పెద్దమంటలు లేపెను. మూడు శత్రువిమానాలు విమానయుద్ధంలో కూల్చబడెను. మన విమానాలు మూడు నష్టమయ్యెను.

విల్లాలోని శత్రుసప్లయిప్రాంతాలు, విమానాశ్రయంకూడా దారుణముగా బాంబు చేయబడెను. పశ్చిమకోస్తాలో ఒక శత్రు సామగ్రినావకు బాంబు దెబ్బ సూటిగా తగిలెను.

అరండేలుప్రాంతమున రాత్రిపూట శత్రుసేనలు పడవలలో దిగుటకు చేసినయత్నము ప్రతిఘటింపబడెను.

సాలమువా విమానాశ్రయం మిత్రసేనల వశమైనది

నైరృతిపసిఫిక్కు, సెప్టెంబరు 13:— అదివారంనాడు సాలమువా విమానాశ్రయం మిత్రసేనలచే పట్టుకోబడెను.

జపానుసేనలపై బాంబులు

బర్మాపై మిత్రవిమానాల చర్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:— నిన్నటిరోజున ఆర్. ఏ. యఫ్. విమానాలు పశ్చిమబర్మాలో శత్రుసేనలమీద దవానాలమీదను బాంబులు పడవేసెనని ఇండియాయుద్ధకార్యాలయ సమష్టి ప్రకటన దెలుపుచున్నది.

మరికొన్ని విమానాలు ఐరావతిమీదికి పహారాదాడులకు వెళ్లి పాడిగానువద్ద ఒక నూనెటాంకిని రెండు ఫ్యాక్టరీలను రైలు బండ్లను పడవలను బాంబుచేసి నష్టము కలిగించెను.

రమారీద్వీపములో క్యాకినాడకు పశ్చిమమున సైనికుల మకాములను క్యాకినూలో పడవలరేవును, జెయిలును బాంబుచేసెను. కలడాన్ మయూనాదులలో 10 పడవలు ముంచబడెను.

అరభానులో బుతిడాంగుకు నైరుతిగా రెండుమైళ్లదూరమున నుండిన సైనికగుడి నెలకు బాంబులు సూటిగా తగిలెను. అన్ని విమానాలు భద్రముగా తిరిగివచ్చెను.

అమెరికను మన్నరకంబాంబ్లు సాగెయింగులో రైల్వేయార్డులను దాడిచేసెను. మొనీవాకు 25 మైళ్లు ఉత్తరముగా నాగ్యాయిన్ రైలురోడ్డుమీద కూడా బాంబులు వేయబడెను.

సెప్టెం 10 వ తేదీని బాక్‌యుండు గల శత్రులక్ష్యాలమీద 12 టన్నుల పెద్దపేలుడు బాంబులు వేయబడెను. పాటియాలాన చెలరేగిన రెండు పెద్దమంటలు 40 మైళ్లదూరము వరకు కన్పించుచుండెను.

గోక్టిక్‌వంతెనమీద 4 రోజులలో వరుసగ మూడోమారు దాడి జరిగెను. ఉత్తర భాగమునకు దెబ్బ తగిలెను. రెండు విమానాలింతవరకు తిరిగిరాలేదు.

బ్రిండ్సి మిత్రులవశం : సాలెర్నోవద్ద భీకరయుద్ధం

ముసోలీనీ నిర్బంధ విముక్తి

హిట్లరు కార్యాలయ ప్రకటన

లండను, సెప్టెంబరు 12:—

ముసోలీనీ స్వేచ్ఛగానే ఉన్నాడని హిట్లరు కార్యాలయము వారొక ప్రకటన చేసిరి.

జర్మనువార్తాసంఘము ఆదివారంరాత్రి యీ క్రిందితీగా హిట్లరు కార్యాలయమునుండి ఒక ప్రకటన చేసెను:—

జర్మను ఆకాశ చత్రయోధులున్నూ జర్మనుగూఢ చారభట దళమునున్నూ కలిసి నిర్బంధప్రవాసములో ఉంచబడిన ముసోలీనీని తంత్రోపాయములచే తప్పించి స్వేచ్ఛనొసంగిరి. ముసోలీనీ స్వేచ్ఛాస్వతంత్రుడై యున్నాడు. ఇతనిని బ్రిటిషువారికిని అమెరికావారికిని ఒప్పజెప్పుటకు బడ్గ్లియో ప్రభుత్వం ఒడంబడెను. కాని ఆసంకల్పం భగ్నమైనది.

ముస్సోలీనీ ఆధిపత్యం వహిస్తాడా?

లండను, సెప్టెంబరు 13:— జర్మను ఓవరుసీస్ వార్తాసంఘము నేటి రాత్రి ఇట్లు ప్రకటించెను:—

ముస్సోలీనీ చెరనుండి విమోచింపబడెనను వార్త హిట్లరు కార్యాలయమునుండి ప్రకటింపబడెను. దీనినిబట్టిచూడగా, స్థితస్నేహితుడైన ముసోలీనీ విమోచనకు వ్యూహమంత్రయును హిట్లరు స్వయంగా ఏర్పాటు చేసెనని బర్లినులోని ప్రముఖుల అనుకొనుచున్నారు. ముసోలీనీ తిరిగి ఫాసిస్టుజాతీయప్రభుత్వానికి ఆధిపత్యము వహించునా యని ప్రశ్నించుచున్నారు. ఈ ప్రశ్నలకు సమాధానములు సోమవారం ఉదయమునకు గాని రావని అనుకొనుచున్నారు.

30 ఇటాలియను పటాలములే మైనవి

30 ఇటాలియను పటాలములు జర్మనుల పక్షము చేరెనని బర్లినుఅధికార్లు అన్నారు. కాని ఆ విషయమై వార్తలు తెలియవచ్చుటలేదు. ఈ పటాలములు ఫాసిస్టు మిలిషియాకు (స్వదేశరక్షణ సైన్యానికి) కంటి నవై యుండవలెను.

ఇటలీ రాజు రోమునుంచి మకాము మార్చెను

సిసిలీనుంచి బడోగ్లియో కొత్తప్రకటన

లండను, సెప్టెంబరు 12:— ఇటలీ తూర్పుకోస్తాలోని దక్షిణభాగమందున్న బ్రిండ్సిరేవు మిత్రమండలి వశమందున్నది. కాటాంజరోకూడా మిత్రసేనలచే ఆక్రమింపబడెను.

దక్షిణ ఇటలీలో మిత్రసేనలపురోగమనం

బ్రిటిషు అష్టమసైన్యం నిన్నటి దినం 30 మైళ్లు ముందుకు పోగల్గెను బ్రిటిషు సైన్యం వెంట్టెమెదట రెగ్గియో రేవులో దిగెను నేడు ఆ రేవునుంచి 75 మైళ్ల ముందుకు బ్రిటిషుసేన పోగల్గెను. జర్మను లింకను ఉత్తరదిశగా పారిపోవుచునే యున్నారు. జర్మనులు మాటుపెట్టిన మందుగనులు అనేకము అమెరికను సైన్యానికి కెనడాసైన్యానికి ముందుకు సాగిపోవుచున్న కొలదీ కన్పించుచున్నవి. ప్రస్తుతం అష్టమసైన్యం పడమటితీస్తాలోని సాంటాయూఫెమియావద్దనుంచి కాటాంజరో మీదుగా తూర్పుకోస్తాలోని గ్విడ్రోవరకు విస్తరించి యున్నది. నేపిల్సు ప్రాంతంలోని యుద్ధవార్తలు సమృద్ధిగా వచ్చుటలేదు.

టారాంటోరేవులో దిగిన కొంత మిత్రసేన బ్రిండ్సిరేవును ఆక్రమించెను.

ఇటాలియనుల తోడ్పాటు

బ్రిండ్సిరేవును టారాంటో రేవునూ స్వాధీనం చేయబడకమందుస్థితిలోనేయున్నవి ఇచటి ఇటాలియనులు మిత్రసేనలకు తోడ్పడుచుసేయున్నారు. టారాంటో పట్టణమును ఆక్రమించిన బ్రిటిషుసేనలు ఉత్తరముగానుతూర్పుగాను విస్తరించినవి. ఉత్తరంగా విస్తరించిన బ్రిటిషుసేన అచట జర్మనుపారమూటు పటాలముతో సంఘర్షించినది తూర్పుగా విస్తరించిన బ్రిటిషుసేన బ్రిండ్సి రేవును ఆక్రమించెను.

ఇటాలియను సేనలకు బడోగ్లియో కొత్త ప్రకటన

న్యూయార్కు, సెప్టెంబరు 12:— సర్వతెలియని ఒకరేడియోలో శనివారమురాత్రి బడోగ్లియో ఇటాలియను ప్రజలకొక కొత్త ప్రకటన చేసెను. ఇటాలియను సైనికులు మిత్రసేనలను ఎదిరించి పోరాడవలదనియు తదితరు లెవరైనను దండెత్తివచ్చిన యెడల ఎదిరించి పోరాడవలెననియు ఆ ప్రకటనలో చెప్పబడెను.

ఇటలీరాజు రోమునుండి మరొక ప్రదేశానికి పోయెను

ఆరాత్రి రేడియో ప్రకటనలో ఇటాలియను రాజుయొక్క ప్రకటనకూడా యీ కిందివిధిగా కలదు. ఇటలీరాజు తనప్రభుత్వ నిర్గమనముతోను సైనికాధికార వర్గముతోను రోమునగరమునుండి ఇటలీలోని మరొక ప్రదేశానికి తన మకాము మార్చెను.

జర్మనులదురాక్రమణ బడోగ్లియో గర్హింపుట

బడోగ్లియో ప్రకటనలో ఈ క్రింది వాక్యములు కూడా కలవు:—

మనము మిత్రమండలితో యుద్ధవిరామ పత్రము వ్రాసికొన్న వెంటనే జర్మనులు దౌర్జన్యంగా వచ్చి కొన్ని పట్టణములను రేవులను ఆక్రమించిరి. ఇవి వారు సాగించుచున్న దురాక్రమణచర్యలు. ఈ సమయంలో మనము చాలా దృఢసంకల్పంతో వ్యవహరించిననే తప్ప ఇటలీని రక్షింపజాలము.

ఇటలీలో సైనిక శాసనం

లండను, సెప్టెంబరు 12:— జర్మను కంట్రోలుయందున్న ఇటాలియనుసేనాధిపతియొక్క గత అదివారం ఇట్లు ప్రకటింపబడెను:—

దక్షిణ ఇటలీలో జర్మను సర్వసేనానాయకు ఫీల్డుమార్షలు ఆల్బర్టు కెస్సెలింగు తన అధికారంక్రింద ఉన్న ఇటలీప్రాంతంలో సైనికాధికారం వర్తించునని ప్రకటించెను. ఈ ప్రాంతంలో ఎవరైనా సమ్మెలు చేసినయెడలను ఏవైన ధ్వంసం చేసినయెడలను అట్టి ద్రోహులు వెంటనే విచారణ చేయబడి తుపాకితో కాల్చివేయబడుదురు. తిరిగి అనుమతించేవరకు ప్రయివేటు ఉత్తర ప్రత్యుత్తరాలు ఎవరూ వ్రాసికోరాదు.

సాలెర్నోవద్ద భీకరయుద్ధం

అమెరికను అయిదవసైన్యం సాలెర్నోవద్ద విజృంభించి తీవ్రముగా పోరాడుచున్నది. ఇచటి జర్మను సేనానియగు ఫీల్డుమార్షలు కిస్సెల్రింగు తన కెక్కడి స్థానబలిమిలేదని గ్రహించి మొండిసాహసంతో పోరాడుచున్నాడు. సాలెర్నోకు ఇంకను దక్షిణంగా ఉన్న జర్మనుసేనలు యెగువకు అనగా నాలెర్నోవద్దకు రావలసి యున్నవి. ఈలోగా అమెరికనుసేన తమ నూదకు విజృంభించి విస్తరించకుండా అరికట్టుచున్నాడు. ఉభయసేనలు చాలా దగ్గరగా చేరి పోరాడుచున్నవి. బ్రిటిషు కాల్బల పటాలములు కూడా ఇచటకు వచ్చి జర్మనులను పారదోలుటకు తోడ్పడుచున్నవి. యిచట జర్మనుల విమానాలు తీవ్రంగా పనిచేయుచున్నవి. కాని బ్రిటిషు విమాన దళమే యిక్కడ ప్రబలంగా ఉన్నది జర్మను విమానాలు, అప్పుడప్పుడు రాత్రి వేళలందువచ్చి మిత్రనావలమీద బాంబులను వేయుచున్నవి.

ఇటలీరాయబారపు రహస్యకథనము

భారతసమస్యా పరిష్కారము

బ్రిటిషుట్రేడుయూనియన్ కాంగ్రెసువట్టుదల

లండను, సెప్టెంబరు 12:— భారతదేశములో రాజకీయ వైదీలను విడుదలచేయవలెననియు, జాతీయప్రభుత్వ మేర్పడవలెననియు, భారతదేశమునకు సంపూర్ణమగు అధినివేశప్రతిపత్తి నొసంగవలెననియు ఇటీవల ట్రేడ్‌యూనియను కాంగ్రెసువారు తీర్మానించియుండిరి.

ఇట్టి తీర్మానమును గావించినంతమాత్రమున కాంగ్రెసునందలి అతివాదులు సంతృప్తిచెందుటలేదు. తీర్మానోద్దేశ్యములను సాధించుటకు కాంగ్రెసు నిశ్చితమైన చర్య గైకొనవలెనని వారు కోరుచున్నారు ఇందువిషయమై ప్రభుత్వమునందలి లేబర్ పార్టీ ప్రతినిధులకును, పార్టీ కార్యవర్గమునకును విజ్ఞాపనములు గావింపబడునని తెలియుచున్నది.

ఇండియా వారము

స్వరాజ్యభవనమువారు త్వరలో 'ఇండియావీక్' ఉత్సవములు జరిపెదరు. అప్పుడు ఉపన్యాసములు జరుగును. భారతదేశములో జరుగుచున్న విషయములను బ్రిటిషు ప్రజలకు తెలుపుటకు ప్రదర్శనముగూడా జరుగును.

రాజకీయఖైదీల విడుదల

సిమ్లా, సెప్టెంబరు 12:— పంజాబులో 14 జిల్లాల అధికారులు సిఫారసుచేసినందున పంజాబుప్రభుత్వంవారు గతవారంలో 30 మంది రాజకీయఖైదీలను వదిలేశారు. ఈవారంలో మరి 8 మందిని వదలవలెనని వుత్తరువుచేశారు. తక్కిన 15 జిల్లాల అధికారులవద్దనుంచిన్నీ సిఫారసులు రాగానే మరికొంతమంది రాజకీయఖైదీలను కూడా వదులుతారు.

లండన్, సెప్టెంబరు 12:— ఇటలీలో అడుగుపెట్టగానే తాను మిత్రమండలివారితో కలియ సిద్ధముగా నున్నట్లు ఆగస్టు 15 తేదీన మార్షల్ బడాగ్లియో తనంతట తాను బ్రిటిషుప్రభుత్వమువారికి తెలుపుటచేత యుద్ధవిరామపు ఒడంబడిక కనికొన్న కీలయ్యెనని యిప్పుడు తెలియవచ్చినది.

ఇటలీ లొంగిపోవుటకు పూర్వము మిత్రమండలిప్రతినిధులకును ఇటలీప్రతినిధులకును జరిగిన రహస్యసంభాషణల కథను గాయిటరు డిప్లొమాటిక్ విలేఖరి ఈ క్రింది విధముగా వర్ణించుచున్నాడు:—

ముసోలీనీ పతనానంతరము ఒక వారము వరకు అనగా ఆగస్టు మొదటి వారములో యుద్ధ విరామమునకు ఉపక్రమణికలు జరిగెను. తరువాత ఆగస్టు మధ్యభాగమున ఇటలీప్రభుత్వమువారి ఉత్తరువులపై యిద్దరు ఇటాలియనురాయబారులు స్పెయిను పోర్చుగలునందలి బ్రిటిషుప్రతినిధులవద్దకు వెళ్లిరి. ఇటలీలో పరిస్థితులు దుర్భరముగా నుండెనని యిరువురును చెప్పిరి. యుద్ధవిరామపరతులను చర్చించుటకు మార్షల్ బడాగ్లియో తన్ను పంపెనని రెండవరాయబారి చెప్పెను. ఇటలీ బేమరతుగా లొంగిపోయినగాని తాను యుద్ధవిరామమున కంగీకరింపమని బ్రిటిషువా రాతనికి ఖచితముగా చెప్పిరి.

ఏదో మరియొక పనిమీద పోర్చుగలు వచ్చినట్లు చెప్పిన ఒక ఇటాలియనుసేనాధిపతి ఆగస్టుమధ్యభాగమున మాడ్రిడునందలి బ్రిటిషు రాయబారి సర్ సామ్యుల్ హోరు గారిని మరుసటిరోజున లిస్బనునందలి బ్రిటిషు రాయబారిని దర్శించెను. మిత్రమండలివారు ఇటలీలో దిగగానే ఇటాలియనుప్రభుత్వము మిత్రమండలివారితో కలిసి జర్మనీపై యుద్ధము చేయునని చెప్పుటకు మార్షల్ బడాగ్లియో తన కధికార మొసంగెనని ఈతడు చెప్పెను. ఈ విషయమును వెంటనే బ్రిటిషుప్రభుత్వమువారికి తెలుపబడెను. బ్రిటిషుప్రభుత్వం అమెరికాకు తెలిపెను. జనరల్ ఈసెన్‌హోవరుకు సోవియటు ప్రభుత్వమునకు గూడా ఈ విషయము తెలుపబడెను.

ఇటలీ బేమరతుగా లొంగిపోయి, తరువాత మిత్రమండలివారు విధించు యితరపరతులనుగూడ అంగీకరింపవలెనని ఈ ఇటాలియను సేనాధిపతికి తెలుపుటకు బ్రిటిషు అమెరికను ప్రభుత్వములు నిశ్చయించెను. అనంతరము జనరల్ ఈసెన్‌హోవరు కార్యస్థానమునుండి గొప్ప అధికారులు లిస్బన్ వెళ్లిరి. అచ్చట ఒకసభ జరిగెను. ఆ సభకు బ్రిటిషురాయబారి అగ్రాసనాధిపత్యము వహించెను. అమెరికను రాయబారిగూడ సభలో నుండెను. ఆ సభలో ఇటాలియను జనరలుకు ఈ మరతులు తెలుపబడెను. తన ప్రభుత్వముయొక్క అనుమతి లేనిది ప్రత్యుత్తర మొసంగజాలకపోవుటచే ఈ ఇటాలియను సేనాధిపతి రోమునకు తిరిగి వెళ్లెను. మిత్రమండలివారి మరతులు కేవలము సైనిక విషయములకు సంబంధించియుండెను. ఆర్థికరాజకీయ సంబంధములగు మరతులను తాము తరువాత తెలిపెదమని మిత్రమండలివారనిరి. ముందుజరుగు యుద్ధములో ఇటలీ మిత్రమండలికిచేయు సహాయముపై ఈ మరతుల అమలు ఆధారపడియుండవని స్పష్టముచేయబడెను. జనరల్ ఈసెన్‌హోవరు యుద్ధవిరామప్రకటన చేయగానే ఇటాలియను ప్రభుత్వమువారుగూడ అట్టి ప్రకటన చేయవలెనని తెలుపబడెను. ఫీల్డు ప్రాంతమున మిత్రమండలివారు దిగు సమయమున ఈ యుద్ధవిరామప్రకటన జరుగునను విషయమును మాత్రము ఇటలీప్రభుత్వమువారికి తెలుపలేదు.

ఈ ఇటాలియను సేనాధిపతి లిస్బను నుండి వెళ్లెను. కాని తాను చెరవేర్పవలసిన పని చాల రహస్యమైనదగుటచే ఆతడు రోము చేరుటకు కొంత ఆలస్యమయ్యెను. అతనిరాక ఆలస్యమగుటచేత ఇటాలియను ప్రభుత్వము ఆదుర్దాచెంది మరియొక ఇటాలియను సేనాధిపతిని లిస్బను పంపిరి. లిస్బను నుండి తిరిగివెళ్లిన సేనాధిపతి రోముచేరిన నాడే ఆతడు లిస్బన్ చేరెను. నిజముగా ఒడంబడిక చేసికొనుటయే తమ ఉద్దేశ్యమని తెలుపుటకుగాను ఇటలీవారు కారణకడివరయరుఅను బ్రిటిషుసైన్యాధి

(4..వ పేజి చూడుడు)

బ్రియాన్‌స్కు ప్రాంతాన జర్మనులక్లిష్టస్థితి

మాస్కో, సెప్టెంబరు 12:—

రాయిటర్సు ప్రత్యేక విలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:—

రష్యనులు ఒక అడుగు ముందు పెడుతున్న కొద్దీ బ్రియాన్‌స్కు ప్రాంతాల జర్మనులస్థితి క్లిష్టపడుతోంది, బ్రియాన్‌స్కుకు నైరృతిన 25 మైళ్ల దూరములో రష్యను సేన లున్నవి. బ్రియాన్‌స్కు, మియాంస్కు రైల్వేలైనును భేదించుటకు 15 మైళ్లు రష్యనుసేనలు పోయిన చాలును.

ముసోలోనీ విమోచన

ఇటలీలో స్వదేశాంతఃకలహం

న్యూయార్కు, సెప్టెంబరు 13:— ముసోలిని చెరనుండి విడిపించబడి స్వేచ్ఛగా ఉన్నాడని జర్మనుప్రకటనచేయబడిన పిమ్మట, ఇటలీలో అంతఃసంక్షోభం ఎక్కువైనదనిన్ని స్వదేశంలోనే ప్రజలు రెండుపక్షములుగా చీలి అంతస్సమరం సాగించుచున్నదనియు ఇటలీ స్విజర్లాండు సరిహద్దులనుండి అమెరికావారు వార్తలందుకొన్నారు.

ఫాసిస్టునాయకుల విడుదల

లియాసో (ఇటలీ-స్విజర్లాండు సరిహద్దు), సెప్టెంబరు 13:— ఇటలీలో జర్మనులు ఆక్రమించుకొనియున్న పట్టణములలో ముసోలోనీ రాజీనామా యిచ్చిన అనంతరం కొందరు ఫాసిస్టు పక్ష నాయకులు నిర్బంధింపబడియుండిరి. అట్టివారిని జర్మను అధికారులు విడుదల చేసిరి. బడోగ్లియో అధికారం స్వీకరించిన అనంతరం ఇచట సోషలిస్టులు, డెమోక్రెటు పార్టీవారు, లిబరలు పక్షమువారు జొంచెంముందుకు వచ్చారు. కాని వీరిని జర్మనులు ద్వేషించి పీడించుచున్నారు.

ఫాసిస్టు ప్రతికూలురైనవారు చాలామంది ఈ పట్టణములను విడిచిపోగల్గిరి.

సాలెర్నోవద్ద మిత్రసేనల పురోగమనం

లండను, సెప్టెంబరు 12:— ఆల్జీర్సు రేడియోలో యిట్లు చెప్పబడెను: సాలెర్నో సింధుశాఖా ప్రాంతమంతటను అమెరికనుసేనలు, బ్రిటిషు సేనలు శ్రేష్ఠమైన జర్మను టాంకుదినిజనులతో పోరాడుచున్నది. మిత్రసేనలు సాలెర్నో సముద్రతీరమునుండి 5½ మైళ్లు ముందుకు చొచ్చుకొనిపోయి బాటిపాగ్లియా అను ముఖ్యమైన పట్టణసరిహద్దులలోనికి ప్రవేశించెను. ఇది నేపిల్సు-బ్రిండ్సే రైలుమార్గమునమీద నున్నది.

నేపిల్సు ప్రాంతమున మిత్రమండలివారు దిగు సమయమున ఈ యుద్ధవిరామప్రకటన జరుగునను విషయమును మాత్రము ఇటలీప్రభుత్వమువారికి తెలుపలేదు.

ఈ ఇటాలియను సేనాధిపతి లిస్బను నుండి వెళ్లెను. కాని తాను చెరవేర్పవలసిన పని చాల రహస్యమైనదగుటచే ఆతడు రోము చేరుటకు కొంత ఆలస్యమయ్యెను. అతనిరాక ఆలస్యమగుటచేత ఇటాలియను ప్రభుత్వము ఆదుర్దాచెంది మరియొక ఇటాలియను సేనాధిపతిని లిస్బను పంపిరి. లిస్బను నుండి తిరిగివెళ్లిన సేనాధిపతి రోముచేరిన నాడే ఆతడు లిస్బన్ చేరెను. నిజముగా ఒడంబడిక చేసికొనుటయే తమ ఉద్దేశ్యమని తెలుపుటకుగాను ఇటలీవారు కారణకడివరయరుఅను బ్రిటిషుసైన్యాధి

నేపిల్సు ప్రాంతమున కీప్ లజైపుకు రష్యనుసేనలు పోతూ సర్వత్రా పురోగమనము చేస్తున్నవి. కీప్ రోడ్డుపై సెజిన్ జంక్షనుకు 15 మైళ్ల దూరములో ఉన్నవి. కీప్‌కు తూర్పున ఈరైల్వే ఒక్కటే జర్మనులచేతియందున్నది. ఖార్కోవ్‌కు పశ్చిమాన సెల్‌నదికి పొడుగూతానూ, సుమీ ప్రాంతములోనూ గూడా జర్మనులు తీవ్రముగా ఎదిరిస్తున్నారు. జర్మనుప్రతిఘటన నానాటికి క్షీణిస్తోంది. రక్షణలను వదలి పోతున్నారు. తిరుగుదాడులు చెయ్యలేకపోతున్నారు.

యాక్రేన్‌లో రష్యనులు జర్మనుల వెన్నంటుచున్నారు. కీవ్‌నగరము 70 మైళ్లమీరుమూత్ర మున్నది. బ్రియాంస్కు వద్ద జర్మనుల స్థిరస్థావరములకు పెద్ద ప్రమాదము ఏర్పడినది. ఉత్తరమున డెబ్బతీసి బ్రియాంస్కును రష్యనులు చుట్టివెయ్యవచ్చు. ఖార్కోవ్‌నుంచి అజోవ్ వరకు అర్ధచంద్రాకృతిగ జర్మనుసేన వెనుకంజవేయుచున్నది. మందుగనులచేని జర్మనులు పలాయన మగుటకు పావకాశము నివ్వకుండగనే వెనువెంట రష్యనులు తరుముచున్నారు. పావ్‌లోగ్రాడ్‌లకు రష్యనుసేన 15 మైళ్ల దూరాన వున్నది. జర్మను సేనల రష్యనులు ప్రవేశించిరి. జర్మనులు చెల్లాచెదరగుచున్నారు.

మాస్కోరేడియో కథనం

సోవియట్ విమానాలు గోమెల్, బ్రెజిన్, క్రాస్నో గ్రాడ్‌లవద్ద జర్మను లక్ష్యాలపై బాంబులు వర్షించినవి. పెద్ద మంటలు లేచినవి. కర్ణపుటముల భేదించు పేలుళ్లు ఉత్పన్నమయ్యెను. రష్యను విమాన మొకటి నష్టమయ్యెను.

జర్మనుల పలాయనం

సోవియట్ ప్రకటన:—పశ్చిమాన గ్రాడ్ ప్రాంతంలో సోవియట్ విజృంభణలో

(4 వ పేజి చూడుడు)

రాష్ట్రీయప్రభుత్వ ఋణములు

1956 సం॥ 3% ఋణములు

రాష్ట్రములు	మొత్తము	జారీచేయు వెల
మద్రాసుప్రభుత్వము	రు. 125 లక్షలు	రు. 99/8/-% చొ॥న
బొంబాయిప్రభుత్వము	రు. 350 లక్షలు	రు. 100/-% ,,
పంజాబుప్రభుత్వము	రు. 250 లక్షలు	రు. 99/-% ,,
మధ్యపరగణాలు, బీరార్ ప్రభుత్వము	రు. 50 లక్షలు	రు. 99/-% ,,

ప్రతి ఋణమునకును 14-9-43 నుంచి వడ్డీ ఇవ్వబడును

ఒకదినము మాత్రమే, అనగా ది 14-9-43 మంగళవారం మాత్రమే ఋణములు తీసికొనబడును. ఆదినము నందెప్పుడైనను, చందాలు, జారీచేసిన ప్రతి ఋణముల మొత్తమునకు యించుమించు వచ్చినవెంటనే, ఋణము తీసికొనుట ఆపివేయబడును.

చందాలు రొక్కముగాగాని, చెక్కులుగాగాని తీసికొనబడును.

పై తెల్పిన నాలుగు ఋణములకును దరఖాస్తులు ఉదయం 10 గంటల (స్టాండర్డు టైము) నుండి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద తీసుకొనబడును.

ఏ ప్రత్యేకరాష్ట్ర ప్రభుత్వపు ఋణమునకుగాని దరఖాస్తులు సదరు ఋణపత్రములు జారీచేయు రాష్ట్రమునందలి ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలవద్దకూడ తీసికొనబడును.

చందాలు ఏ ఋణమునకుగాని, ఋణములకుగాని ఋణ మొత్తములకు మించి వచ్చుచో చందాదారులకు అలాటుమెంటు దామాయిషాగా ఇవ్వబడును.

సూ:— ఋణ మొత్తమును మించి చందాలు వచ్చు సందర్భమున రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద దరఖాస్తుచేసిన చందాదార్లకు వారి క్యాష్ రిఫండ్లను ఇచ్చేటివరకుగాని ఇంతకు తక్కువ విలువకుగాని జారీచేయబడి పూర్తిగా చందా వేయబడనందున ఇతర ఋణములకు ట్రాన్స్ఫరు చేసుకొన నవకాశ మివ్వబడును. అయితే ఇందుకుగాను వారు ఋణదరఖాస్తులతోనే ఈ స్పెషల్ ఆప్షన్ ఫారమును కూడా పూర్తిజేసి ఇవ్వవలెను. ఈ స్పెషల్ దరఖాస్తుఫారములు పైన తెల్పిన రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలో దొరకును.

నోటిఫికేషనుల కాపీలును, అప్లికేషనుఫారముయొక్క కాపీలును రాష్ట్రీయప్రభుత్వము(ల) యొక్క ఆర్థికస్థితిని తెల్పు ప్రభుత్వ ప్రకటనతో సహా ఏ రిసీవింగు ఆఫీసునందయినను దొరకును.

అడ్రసు మార్పు

మద్రాసు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు మార్కెటింగు సొసైటీ లిమిటెడ్, మద్రాసు.

మా ఖాతాదార్లకు, ప్రజలకు తెలియజేయునదేమనగా, మద్రాసు, ట్రిప్లికేనులోని, నెం. 582, పైక్రాఫ్సురోడ్డుమీదుండు మా కార్యాలయమును, నెం. 5/14, స్ట్రింగర్సువీధి, "లోన్ స్క్వేర్", జార్జిటౌను, మద్రాసునకు మార్చుచున్నాము.

ట్రిప్లికేనులోని సేల్సు డిపార్టుమెంటు, పట్టణములో 12 చోట్ల నున్న సేల్సు డిపార్టుమెంట్లు ఆయా చోట్లనే పనిచేయుచుండును.

మద్రాసు, 10-9-43. } జి. కె. స్వామి, బి. ఏ., సెక్రెటరీ.

ప్రకటన

రవానా ఏర్పాట్లుచేయుటలో రైల్వే

వారికి సహాయపడ కలంటులకై మద్రాసు పట్టణం వెలుపలనుండి మద్రాసుకు రైలు మీద వంట సెరుకు తమ ఉపయోగమునకు గాని, అమ్మకమునకు గాని తెప్పించు కొనుచారు 15-9-43 నేడి లోపల మద్రాసు కలెక్టరుగారికి ఈ క్రింది వివరములు తెలుపవలసినదిగా కోరబడుచున్నారు.

(1) పేరు, అడ్రసు.
(2) సెప్టెంబరు నెలలో తెప్పించు కొనబడిన వాగనుల సంఖ్య.
(3) ప్రస్తుత ముండిన కంట్రాక్టుల ప్రకారము అక్టోబరునెలలో తెప్పించు కొనవలసి యుండు వాగనుల సంఖ్య.
(4) వాగనులు నింపవలసిన స్టేషన్ల పేర్లు, ఒకొక్క స్టేషనులో నింపవలసిన వాగన్ల సంఖ్య. (1) యం. అండ్ ఎస్. ఎం. (2) యస్. ఐ. ఆర్. విడివిడిగా తెల్పవలెను.
(5) ఇదేమాదిరి స్టేటుమొంటు ప్రతినెల 15 వ తేదీనను ముందు నెలనుగురించి పంపవలెను.
(6) స్టేటుమెంట్లకు ఆధారమగు కంట్రాక్టులు కలెక్టరుగారు కోరుచో పంపవలెను.
(7) ఈ స్టేటుమెంటుకు పంపనివారి వాగన దరఖాస్తులు రైల్వే అధికారులు నిరాకరించెదరు.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు 800/-లు గడించుకొనండి ఇది గిటురాతిపై అసలుబంగారంవలె నుండి. తీగగాను, రేకుగాను చేయవచ్చును. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు శాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

కావలెను

సిగరెట్లు యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి స్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-52)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి.

ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిష్యూచేయబడి చందా వేయ
బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(30-6-43) రు. 27,57,834
రిజర్వు వగైరా నిధులు రు. 28,01,801
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంకు అకౌంట్లు రు 5/- లనుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవమీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

"లివర్టీ"
చల్లని కమ్మపులో బలమైనది

గంటలపంచాంగం

స్వభాను సం॥ భాద్రపద శు॥ పూర్ణిమ 1943 సం॥ సెప్టెంబరు 14 మంగళ వారం

నం॥ పూ ఉ 10-21 పూ॥ భా॥ రా 9-7 వర్జ్యం లె 6-14 కు.

బు॥ ప్రథమ సెప్టెంబరు 15 బుధవారం

యు॥ ప్రథమ ఉ 8-16 విదియ లె 6-20 ఉ॥ భా॥ రా 7-55 శేష వర్జ్యం ఉ 7-45 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ భాద్రపద శు॥ చతుర్దశి సోమవారము

పాడిపశురక్షణ-ప్రభుత్వము

ఆహారధాన్యముల ఉత్పత్తినధిక మొనర్చుటకు, ప్రభుత్వమువారిపుడు సాగించుచున్న ఉద్యమమునందు దేశమునందలి పాడిపశువులను, పాల ఉత్పత్తిని వెనుకొందించుటగూడ ప్రధానలక్ష్యములలో నొకటియని, మదరాసు ప్రభుత్వమువారు ప్రకటించిన కరపత్రము దెలుపుచున్నది ఇందుకుగాను పాలవిక్రయమునకు సహకారసంఘముల ప్రోత్సహించుటయేగాక "మంచి పాడిపశువుల వధలను తగ్గించుటకు" చర్యలైకొనవలసినదని పురపాలక సంఘములకు ఉత్తరువుల నొసగియుండిరట. ఇదికప్ప పాడిపశువుల రక్షణకుగాని, పాలఉత్పత్తి నధికమొనర్చుటకుగాని అధికారు లేమిచేయుచున్నదియు వివరించి యుండలేదు.

ఆహారధాన్యములకు వలెనే, పశువుల మేతకొరకు గూడ, పలు ప్రాంతములలో ప్రజ లిపుడు చాల అవస్థల పడవలిసిచున్నది. చెన్నపట్టణమున, పాడి పశువుల నుపయోగించు, గడ్డి, తెలగపిండి మొదలగు వస్తువుల ధరలు నాల్గు అయిదురెట్లు పెరిగినవి. అందుచే పశువులపోషించుట దుర్భరమై, చాలమంది పాలవ్యాపారము తగ్గించుకొనుచున్నారు. అనలే పాలఉత్పత్తి తక్కువగ నున్న ఈ దేశమున, ప్రతి పాడిపశువును, జాగ్రత్తగ రక్షించి పూర్తిగ నుపయోగించినగాని, పాలసమస్య తీరదు. అట్టిచో, అధికారులు "మంచి" పాడిపశువుల వధలను తగ్గించవలెనని మాత్రమే పురపాలకసంఘములకు సూచించుటయందర్థ మేమియో తెలియకున్నది. తక్కువ పాల నొసగువానిని, యెండిపోయి యున్నను ఇంకను వయస్సునందున్న పాడిపశువులను గూడ కాపాడుటవసరము గాదా! పాడిపశువుల వధల "తగ్గించవలె"నని సూచించుటకంటె వయస్సునందున్న ఆల పశువుల వధించనే రాదని నిషేధించుట అధికారుల కర్తవ్యము గాదా.

పశుసంపద యందును, పాల ఉత్పత్తియందును గూడ భారతదేశపు స్థితి త్వరితముగ క్షీణించుచున్నది. 1935 సంవత్సరపు లెక్కల నాధారపరచుకొని భారతప్రభుత్వమువారిదివరకు ప్రకటించిన వివేదికప్రకారము, ఈ దేశమున ప్రజలు తల 1-కి రోజుకు 6.6 ఔన్సుల పాలను గాని, పాలనుండి తయారైన పదార్థముల గాని వినియోగించుచున్నారు. ఇతర దేశములతో పోల్చినయెడల నిది చాల తక్కువ. అంగ్లదేశమున తల 1-కి 40, జర్మనీ 35, అమెరికా 35, స్విజర్లండు 49 తక్కువ గా కుండ ప్రజలు పాల నుపయోగించుకొనుచున్నారు. గత ఆరేడు వత్సరములలో నీ దేశమున, ఇదివర కున్న 'గోడు' కూడ చెడినటుల భారత ప్రభుత్వమువా రిపుడు ప్రకటించిన రెండవ నివేదిక దెలుపుచున్నది. 1941 సం॥పు లెక్కల ప్రమాణముగ నిమకొనిన ఈ నివేదిక ప్రకారము, భారతీయుల కిపుడు సగటున తల 1 కి 5.8 ఔన్సుల కంటె నెక్కువ పాలు లభించుటలేదు. అదియైనను పేదలగు సామాన్య ప్రజలకే మాత్రము నందు బాటు నందు లేదనియు భారతీయుల శరీరపాటవమును, ఆరోగ్యమును క్షీణించుచుండుటకు, ప్రజలు తగినంత పాల నాహారముగ గైకొనజాలక పోవుటయే కారణమనియు ఈ నివేదిక హెచ్చరించుచున్నది. 1941 సం॥రు కరువాత, గత రెండు వత్సరములలో నీ పరిస్థితులు మరింత విషమమయ్యెనేగాని ఏమాత్ర మభివృద్ధి చెందలేదు. అధికారవర్గ మీ నివేదికను గాంచిన పిదపైన, మేల్కొని పాడిపశువుల పోషణకును, రక్షణకును అవసర మేర్పాటు లొనర్చునా?

అధికార దుర్వినియోగము

భారత ప్రభుత్వ ప్రచురణశాఖా సభ్యులు సర్ సుల్తాన్ అహమద్ గారు బొంబాయిలో జరిగిన పత్రికా సంపాదకుల స్థాయిసంఘసమావేశములో మాట్లాడుతూ భారతపత్రికల సహాయం తాము ఆశిస్తున్నామనీ, నేడుభారతదేశంలో వుండే పత్రికా స్వాతంత్ర్యం మరే దేశంలో నూ లేదనీ, ఈ పత్రికా స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి తాము కంకణం కట్టుకున్నామనీగొప్పగా చెప్పుకున్నారు సర్ సుల్తాన్ గా రీ విధంగా ప్రకటించిన కొన్నిదినాలకే ఢిల్లీలో 'హిందూస్థాన్ టైమ్సు' పత్రిక ఆగస్టు 9-వ తేది సంచికపైన ఢిల్లీ అధికారులు నిషేధాజ్ఞను ప్రయోగించారు. అటుతరువాత సింధు రాష్ట్రంలోని 'హిందూ' అను దేశభాషా పత్రికయొక్క పునఃప్రచురణకు అక్కడి అధికారులు అనుమతి నిరాకరించారు. 'పత్రికా స్వాతంత్ర్య సంరక్షణకు' ఈ నిదర్శనాలు రెండూ చాలవేమో అన్నట్టు ఈ నెల 2-వ తేది లాహోరు పత్రికా విలేఖరుల సభలో తమ ప్రసంగాన్ని తప్పుగా రిపోర్టుచేశారన్న నెపంమీద లాహోరు జిల్లా మేజస్ట్రీటు 'ట్రిబ్యూను' పత్రికా విలేఖరిని జైలుకంపించాడు! అధికారుల చిత్తవిభ్రమణానికీ, అధికార దుర్వినియోగానికీ ఇంతకంటె ప్రబలమైన ప్రమాణం వెతుకోనక్కర్లేదు.

ఇంతకూ, ట్రిబ్యూన్ పత్రికా విలేఖరి జైలుపాలు కావడానికి అతడు చేసిన మహాపరాధమేమి? లాహోరులో పాలు పంచదార మొదలైన ఆహారపదార్థాల సరఫరాను గురించి జిల్లా మేజస్ట్రీటు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ లాహోరులో వున్న ఏ. ఆర్. పి. సంస్థ అధికారేతరులకు చెందినదైనప్పటికీ, లాహోరులోని కొందరు ప్రజలు అసంస్థతాలూకు సభ్యులను అధికారులుగా భావిస్తున్నందుకు ఆశ్చర్యం ప్రకటించారట. పైమాటలకు బదులు 'ట్రిబ్యూన్' పత్రికావిలేఖరి "ఏ. ఆర్. పి. సంస్థను అధికారసంస్థగా చూడటం చేత ప్రజాహిత తత్పరులైన పెద్దలెవ్వరూ ఏ. ఆర్. పి. లో చేరటంలేదని జిల్లా మేజస్ట్రీటు (హెండర్సను) గారన్నట్టు 'ట్రిబ్యూను' పత్రికలో రిపోర్టు ప్రకటించెనట. విలేఖరుల సభలో జిల్లామేజస్ట్రీటుగారేం చెప్పారో, ట్రిబ్యూను విలేఖరి దాన్నేవిధంగా అర్థంచేసుకున్నారో! సభలో మాట్లాడినవారూ, మాటలను విన్నవారు కూడా పొరబడటానికి అవకాశం వుంది. ఉపన్యాసకులనేకసార్లు తా మొకటిమాట్లాడి, తాము చెప్పింది పత్రికల్లో పడిన తర్వాత తమప్రసంగం తప్పుగా ప్రకటించబడిందని తిప్పుగోడం తరుచూ జరుగుతూ వుండేదే. లేదు-ఒకవేళ ఈ విషయంలో 'ట్రిబ్యూను' విలేఖరే జిల్లామేజస్ట్రీటుగా రాడిన మాటలను పొరపాటుగా విని వుండవచ్చు; లేక తప్పుగా అర్థంచేసుకొని వుండవచ్చు. అంతమాత్రాన విచారణలేక, సంజాయిషీ కూడా అడగక విలేఖరిని నిర్బంధించవలసినదేనా? 'మీ విలేఖరి వ్రాసింది సరి కాదు, నేను చెప్పిన దిది' అని ఒక ప్రకటనను ట్రిబ్యూన్ పత్రికకుపంపితే చాలదా? పిచ్చుకపైన బ్రహ్మాస్త్రం ప్రయోగించాలా? అధికారంచేతనున్నదిగదా అని సమయాసమయ పాత్రాపాత్ర, తరతమ పరిజ్ఞానం లేకుండా అధికారాన్ని ప్రయోగించడం అవివేకమని పైఅధికారులు లాహోరు జిల్లా మేజస్ట్రీటుగారికి తెలియ చెప్పటం అవసరం.

ఇటలీ నౌకాదళము మాల్టాచేరినది

అడ్మిరల్ కన్నింగ్‌హాం వ్రకటన

మాల్టా, సెప్టెంబరు 12:—

మాల్టాకు మరొక 3 ఇటాలియను డెస్ట్రాయరు నావలు ఆదివారంనాడు చేరినవి. ఇటాలియను నౌకాదళములోని అత్యధిక భాగము స్వేచ్ఛలోనే మాల్టాకు చేరునని యెంచబడుచున్నది. గతరాత్రి ఇటాలియను డెస్ట్రాయరు నావలు బ్రిటిషువారికి లొంగిపోయి మాల్టాదీవికి చేరుచున్నప్పుడు అచటవున్న బ్రిటిషు నౌకాదళాధిపతి యగు అడ్మిరలు సర్ అంద్రూ కన్నింగుహాంగారు ఆ ఇటాలియను డెస్ట్రాయరు నావలకు స్వాగతమిచ్చిరి.

గతరాత్రి కన్నింగుహాంగారు విమానంమీద మాల్టానుంచి వెళ్లిరి.

ఆ ఇటాలియను డెస్ట్రాయరు నావలు మాల్టా చేరుచున్నప్పుడు యీనెపుహోంగారితో కలిసి హామిల్టను అను బ్రిటిషు నావమీద ఉండిరి. బ్రిటిషువారి మరకులకు లోబడినట్లుగా సూచించుటకై ఇటాలియను నావలుమీద. చిన్న నల్లజెండా ఎగురుచుండవలెనని నిర్ణయింపబడెను. ఈ విధంగా యుండిపోయిం ఇటలీ యుద్ధనావలు బారాంటోరేవునుండియు ఇటలీ తూర్పు కోస్తానుండియు వచ్చుచున్నవి. కొన్ని ఇదివరకే మాల్టాలోని బ్రోన్ రేవువద్ద ఉన్నది

జపానుమీదకు బ్రిటిషునౌకాదళం పోవచ్చును

మధ్యధరాసముద్రంలో బ్రిటిషునౌకాదళమునకిక పని ఒత్తిడి తగ్గినదగుటకు, ఇచటి నౌకాదళము ఇక జపానుమీద ప్రయోగించుటకై పంపబడవచ్చునని కన్నింగుహాంగారు అన్నారు ఇటాలియను యుద్ధనావలుకూడా మరికొన్ని వచ్చిచేరుటవల్ల మన నౌకాదళబలము హెచ్చినదన్నారు. ఈఇటాలియనుయుద్ధనావలు సరిగా యిటువైపు వచ్చిచేరుటట్లుగా చూచుటకై ఒక్కడే బ్రిటిషు ఆఫీసరు ఆ నావలమీద ఉన్నాడని కన్నింగుహాంగారు చెప్పిరి.

కన్నింగుహాంగారికి ఇటాలియను నౌకాదళము లొంగిపోయినందుకై కన్నింగుహాంగారిని అభినందించుచు బ్రిటిషు నౌకాదళశాఖామండలివారు సందేశమును పంపిరి.

మరొక 14 ఇటాలియను జలాంతర్గాములు రావాలి

ఆల్జీర్సు, సెప్టెంబరు 12:—

ఇటాలియను నౌకాదళమునకు చెందిన మరొక 14 జలాంతర్గాములున్నూ, 8 డెస్ట్రాయరు నావలున్నూ మాల్టాకు వచ్చుచున్నవనియు సైటెడ్ సేమన్సు రేడియో నేడు ఆదివారంరాత్రి ప్రకటించెను.

స్పెయినుతాలూకు దీవులవద్ద ఇటాలియను యుద్ధనావలు

న్యూయార్కు, సెప్టెంబరు 12:—

స్పెయినుతాలూకు బాలెరిక్కు దీవులకు (మధ్యధరాసముద్రంలో) ఇటాలియను యుద్ధనావలు కొన్ని మకాముచేసియున్నవి.

రోమా అను యుద్ధనావలోనుండి సురక్షితులై బ్రతికినవారిని, గాయపడినవారిని, ఇచటికి తీసికొనివచ్చి పదరు ఇటాలియను యుద్ధనావలు దింపెను.

ఈ ఇటాలియనుయుద్ధనావలు కొంచెంగా మరమ్మతులు చేసికోవలెను. ఈ యుద్ధనావలు యీ దీవులను విడిచి 24 గంటలలోగా వెడలిపోవలెనని స్పెయిను ప్రభుత్వాధికారులు నోటీసు ఇచ్చిరి. ఈ ఇటాలియను నావలు జబ్రాల్టరు కు పోవుచు మార్గమధ్యనుండు ఇచట ఆగినవి. మరికొంతకాలమ్యతిరేకావలెనని యీ ఇటాలియను నౌకలు కోరవచ్చును, లేదా స్పెయినురేవులలోనే నిర్బంధింపబడియుండుటకు అంగీకరింపవచ్చును.

'యుద్ధంతప్పప్రస్తుతం మరేదీ మాకు పట్టదు'

కన్సర్వేటివ్ మెంబరు అభిప్రాయం

సిమ్లా, సెప్టెంబరు 11:—

భారతదేశానికి యుద్ధానంతరం అధిన వేశస్వాతంత్ర్యము ఇస్తామని బ్రిటిషుప్రభుత్వం చేసిన వాగ్దానం పూర్తిగా హృదయపూర్వకమైనదే అని పార్లమెంటులోని కన్సర్వేటివు పక్షసభ్యుడు కమాండరు గ్రాంటు పెర్సిగారు యు సైటెడ్ ప్రెస్ ప్రతినిధితో చెప్పారు అయితే భారతరాజ్యాంగాన్ని నిశ్చయించుకోవటానికి భారతదేశమందలి అన్ని పక్షాలవారు కలసిరావాలి, ఆప్రమాణానికి వారు బద్ధులు. ఇంగ్లండులో జనం చాలాభాగం యుద్ధం నెగ్గటం ఎల్లాగ అనే చింతలో ఉన్నారు. వాళ్లకు క్రీప్రతిష్టంభన పట్టలేదు. వేవెల్ సైనికుడవటంవల్ల భారత పురోగతి వృద్ధి అడ్డుకుంటూ డెసేమాట నిజంకాదు. భారతప్రభుత్వ అభ్యుదయాన్ని నొక్కివెయ్యటానికి చర్చిలు అతన్ని పైప్రాయిగా చెయ్యలేదు, జేవెల్ మేధావి. మంచి సంస్కారి. జేవెల్ అకస్మాత్తుగా అధ్యక్షుడు భారతదేశానికి మంచి ప్రయోజనకారి అవగలరు. భారతదేశమంటే నాకు మంచి గౌరవం. సాధ్యమైనంతత్వరలో భారతదేశం స్వతంత్రమై బ్రిటిషు కామన్వెల్తులో అర్హమైనస్థానాని పొందాలని నాఅభిలాష.

భారతనౌకాపరిశ్రమ-ప్రభుత్వం చిన్నచూపు

శ్రీ మురార్జీగారి విమర్శ

బొంబాయి, సెప్టెంబరు 11:—

బ్రిటిషువారాజ్యాంగశాఖవారి హుకుములను భారతప్రభుత్వం తలదాల్చి భారత నౌకాకంట్రోలు తెచ్చి భారతీయుల మొరలు వినిపెట్టక నిరసించింది అని శాంతిసుమార్ మురార్జీగారు భారతప్రభుత్వ నౌకలకంట్రోలు నుగూర్చి వివరిస్తూ చెప్పాడు. భారతతోస్తా వ్యాపారంలో భారతీయులకు తగిన స్థానంకూడా ఇవ్వకపోవటంచే భారతప్రభుత్వం సంపాదించిపెట్టలేకపోయారు. ఇండియన్ రిజిస్టరులో వున్న ఏనాలుగో అయిదో తప్ప 50 నౌకలు ఆదివరకే భారతప్రభుత్వం వాడుకుంటున్నారు. ఈనాలుగైదూకూడా లాభాలుచేసుకోవటం ఐరోపీయవర్తకులకు బ్రిటిషు ప్రభుత్వానికిగూడా కంటకమై ఈశాసనం తెచ్చారు. బ్రిటిషునౌకలకు ఆర్థికసహాయం చేస్తారు. భారతనౌకలను నిరాదరిస్తారు. ఇది మొదటినుంచీ అనుభవైకవేద్యమే. ఆహారపదార్థాలపేరిట ఈ అన్యాయాన్ని భారతప్రభుత్వం చెయ్యటం ఆశ్చర్యకరం.

భారతసమస్యా పరిష్కారం సాధ్యమే

మెకంజీగ్రంథం పై అభిప్రాయం

న్యూయార్కు, సెప్టెంబరు 9:—

భారతసమస్యాపరిష్కారం సాధ్యమైనదే అనే శీర్షికకింద డేవిటు మెకెంజీగారొక గ్రంథమును వ్రాశారు. దీనిని విమర్శచేస్తూ న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను అనే పత్రికలో వక రీవ్యూను వ్రాశారు.

మిత్రమండలికి అతిశీఘ్రకాలంలోనే యింకా చాలా అధికమైన ఫలితం కనబడేలాను యుద్ధమును కొనసాగించడానికి ఇండియాలోని రాజకీయ సమస్యను వెంటనే పరిష్కరించడం సాధ్యమే అని మెకంజీగారికి గట్టినమ్మకం వుందిగా! భారతరాజకీయసమస్య తప్పకుండా పరిష్కారమవుతుందని మాత్రం మెకంజీగారు యీ గ్రంథంలో నిర్ధారణయైన భావినూహనను చేసివుండలేదు. మధ్యరాయబారాలను ప్రారంభిస్తేగదా దీనిపరిష్కారం సాధ్యం కావడం? ఈ సమస్య పరిష్కారమైనయెడల యుద్ధసంబంధంలోను రాజకీయ సంబంధంలోను కూడా ఆసియాఖండంలో మిత్రమండలివారికి యింకా మిక్కిలి అధికమైన బలం కలగుతుంది. దీనిని పరిష్కరించడానికి వెంటనే మనఃపూర్వకంగా పూనకొన్నయెడల యిది తప్పకుండా పరిష్కారం కావడానికి అవకాశాలు మిక్కిలి హెచ్చుగావున్నాయి అనే గట్టినమ్మకం అందరికిన్నీ కలుగజేయడానికి మెకంజీగారి గ్రంథంలో తగిన ఆధారాలన్నిటిని వివరించారు.

పాట్నాలో విజయోత్సవం-అరెస్టులు

పాట్నా, సెప్టెంబరు 12:—

ఇటలీదేశం మిత్రమండలికి వశపడినందుకు పాట్నా సాయంకాలం పాట్నాలో విజయోత్సవం జరిగింది ఊరేగింపు బాంకిపూరు మైదానంలోకి వచ్చినప్పుడు కాంగ్రెసుకు చేరిన ముస్లిం స్త్రీలు కాంగ్రెసు జండాలను పట్టుకొని చాలా బిగ్గరగా అరుస్తూ కాంగ్రెసు హెచ్చరికలను చేశారని చెప్పి పోలీసువారు వారిని ముగ్గురిని అరెస్టుచేశారు.

బెంగాలు కరువు

పంజాబు ప్రభుత్వంవారి సహాయం

కలకత్తా లార్డుబిషపుగారితో సంభాషణ

సిమ్లా, సెప్టెంబరు 12:—

ఇండియా మెట్రోపాలిటను అధికారమును వహించిన కలకత్తా లార్డు బిషపుగారిప్పుడు సిమ్లాలోవున్నారు.

పంజాబు ప్రభుత్వంవారు బెంగాలుకు గోధుమలను విస్తారంగా పంపించారు. బెంగాలులో వున్న గోధుమలధరకు మేయిన చార్జీలను మాత్రమే చేర్చి అధరకే యీ గోధుమలను బెంగాలులో ప్రజలకు విక్రయించవలెనని పంజాబు ప్రభుత్వంవారు బెంగాలు ప్రభుత్వంవారిని కోరారు. ఈలాను కోరడానికి వీరికి హక్కువున్నది. బెంగాలులో గ్రామాలను తుడిచార్థలైన ప్రజలలో మిక్కిలి హెచ్చుమంది కలకత్తా నగరానికి ప్రతిరోజూ వస్తున్నారు. గ్రామాలలో ప్రజలకు తిండి కొరకడంలేదు అని లార్డు బిషపుగారు విలేఖరులతో చెప్పారు. బెంగాలులోని స్థితిగతులను వీరు యిప్పుడు సిమ్లాలోవున్న పంజాబు గవర్నరుకు వివరంగా తెలియజేశారు.

సిమ్లాలో బిషపు కాలును పాకశాస్త్రపకుని దినం పుత్సవం నిమిత్తమై లార్డు బిషపుగారు కలకత్తానుంచి సిమ్లా వచ్చారు

బెంగాలుకు స్టీమరుమీద ధాన్యాల సప్లయి

కలకత్తా, సెప్టెంబరు 12:—

సింధియా కంపెనీవారి స్టీమరుమీద ధాన్యాలను బెంగాలుకు పంపడమునుగురించి డాక్టరు శ్యామప్రసాద ముఖర్జీగారు ఇండియా ప్రభుత్వం ఆహారసభ్యుడు సర్ జె. పి శ్రీవాస్తవగారికి తంతివార్త పంపారు తాను దానిని గురించి సింధుప్రభుత్వంవారితో వ్యవహారం జరుపుతున్నానని శ్రీవాస్తవగారు ముఖర్జీగారికి తంతివార్తను పంపారు.

బెంగాలులో ధర్మ అన్నశాలలు

బెంగాలులో కలకత్తానగరం లో మాత్రమేకాకుండా యితర స్థలాలలోకూడ ధర్మ అన్నశాలలను ఏర్పరచడానికి బెంగాలు సహాయక సంఘంవారు నిశ్చయించారు రేటిలో ప్రతిరోజూన 25000 మందికి తిండి పెడుతారు. ముఖ్యంగా మధ్యతరగతులలో తక్కువ ఆంతస్తువారికి తిండిపెడతారు.

రాజకీయ ఖైదీలు 1000 రూపాయలు

కరాచీ, సెప్టెంబరు 12:—

కరాచీ జిల్లా నెరసాలలో రాజకీయ ఖైదీలుగాను సెక్యూరిటీ ఖైదీలుగాను వున్న కాంగ్రెసువారు బెంగాలు కరువునిధికి 1000 రూపాయలు విరాళంగా యిచ్చారు.

లక్షరూపాయల విరాళం

కలకత్తా, సెప్టెంబరు 16 —

బెంగాలు కరువునిధి నిమిత్తం సంయుక్తరాష్ట్రాల యుద్ధసంఘంవారు బెంగాలు గవర్నరుకు 100,000 రూపాయలను విరాళంగా పంపారు.

మధ్యరాష్ట్రాల యుద్ధసంఘంవారు 25,000 రూపాయలను పంపారు.

నేపాలుమహారాజుగారు 15,000 పంపారు.

జిందుమహారాజుగారు 20 టన్నుల వారుగులు బియ్యమును పంపారు.

విరాళాలవల్ల వచ్చిన మొత్తంలోనుంచి పాలపొడిని కొనడానికి యిదివరకే 57,000 రూపాయలను వ్యయపరిచారు. విరాళాలవల్ల వస్తున్న మొత్తంలో సగంవంతును లీనరికుగోప్యి రెడుక్రాసు నిధికిన్ని తక్కిన సగంవంతును సివిలు సప్లయిల శాఖవారు యేర్పరచిన బెంగాలు కరువునిధికిన్నీ యిస్తున్నారు.

బెంగాలులో తిండిలేనందున మరణాలు

కలకత్తా, సెప్టెంబరు 12:—

బెంగాలులో బ్రాహ్మణబరియా అనే స్థలంలో మొన్న వకడు తిండిలేకపోవడంవల్ల సొమ్మసిల్లిపోయి వీధిలో పడిపోయాడు. వాని నాసుపత్రికి తీసుకొనివెళ్లేందుకు మనుష్యులు వచ్చారు. గాని అప్పుడే వాని ప్రాణాలు పోయాయి.

కలకత్తాలో క్షుద్రోగులు

కలకత్తా, సెప్టెంబరు 12:—

నిన్నను కలకత్తా ప్రచురణశాఖాధికారి నేడు యీలాగు ఒక ప్రకటనచేశాడు. నగరంలో నిరాధారులైన క్షుద్రోగులను 182 మందిని ఆసుపత్రులలో చేర్చారు.

నిన్న కలకత్తాలో అయిదు ఆసుపత్రులలో నిరాధారులైన క్షుద్రోగులు 972మంది వున్నారు. వీరిలో 37 మంది నిన్న చనిపోయారు. నిన్న 67 మందిని ఆసుపత్రులనుంచి పంపేశారు. ఈ క్షుద్రోగులలో చాలామంది అనేక సంవత్సరాలనుంచి యేరో ఒక మొండివ్యాధితో బాధపడుతూనే వున్నారు. ఆ వ్యాధులకు వారు సరియైన చికిత్స చేయించుకోకపోవడంవల్ల అవి స్థిరపడ్డాయి. ఇపుడు ఆసుపత్రులలో నలిపోతున్న క్షుద్రోగులలో మిక్కిలి హెచ్చుమంది యీరోగాలవల్లనే చనిపోతున్నారు.

క్రొత్తరకం నౌకాటార్పిడో బాంబరు

అమెరికాలో తయారగును

వాషింగటన్, సెప్టెంబరు 12:—

ప్రాణహానికరమైన క్రొత్తరకం నౌకాటార్పిడో బాంబరు ఉత్పత్తి త్వరలో అమెరికాయందు ప్రారంభమగు నని సంగతిని వైమానికశాఖకు చెందువట్టి అడ్మిరలు కాల్పు డేవిసన్ గారి రీవాళ బయటపెట్టిరి.

దానికి "సీఉల్ప" అనుపేరుండును. ప్రపంచములో దానికి సాటియైన టార్పిడోబాంబరు మరేది లేదు. ఆ విమానమున ముగ్గురు వైమానికులకు తావుండును.

సింధు ముస్లింలీగు

ముగ్గురు సభ్యులను తొలగించారు

సంయుక్తకార్యదర్శినికూడా తొలగించారు

కరాచీ, సెప్టెంబరు 12:—

ఈవాళ సింధురాష్ట్రీయ ముస్లింలీగు కౌన్సిలుసభ కరాచీలో జరిగింది. ఈ సంఘం నిబంధనలను వుల్లంఘించారని యీ సంఘం గారిదివరకే మూడేళ్లవరకున్న హకాం యూసుఫుఖాను, సరాంకాదరుగార్ల సభ్యులను రద్దుచేశారు. అల్లాబక్సుగారు మృతి చెందినందున సింధు అసెంబ్లీలో భాగీ అయినవారి స్థానానికి అల్లాబక్సుగారి సోదరుడు మౌలాబక్సుగారు అభ్యర్థిగా నిలిచారు. వీరికిపోటీగా ముస్లింలీగు కౌన్సిలువారొకరిని అభ్యర్థిగా నిలిపారు. మౌలాబక్సుగారిని వోడించడానికి ముస్లింలీగువారు పంపించిన పద్ధతులను నిరసిస్తూ ముస్లింలీగు సంయుక్తకార్యదర్శి మకామదుయామిను ఖోసోగారు రిటేలు వక ప్రకటన చేశారు. వీరీలాగు చెయ్యడం నిబంధనలకు వ్యతిరేకమని వీరి సభ్యతనుకూడా రద్దుచేయడమును గూర్చి నేటిసభలో చర్చ జరిగింది. వీరిదివరకే రాజీనామా పుత్తరమును పంపారు గనక దాని నామోదించవలసిందని కోరుతూ నేటిసభలో ప్రధాన కార్యదర్శి అల్లాగారొక తీర్మానము నుపపాదించారు. ఈ తీర్మానం వీగిపోయింది. ఖోసోగారి సభ్యతనుకూడా రద్దుచేయవలెనని సభగారు నిర్ధారణచేశారు.

ఖోసోగారి ప్రకటన

నిన్నను ఖోసోగారిలాగు వక ప్రకటన చేశారు. మౌలానా బక్సుగారు స్వతంత్రాభ్యర్థిగా నిలిచారు. వీరిని ఎన్నికలలో వోడించడానికి ముస్లింలీగువారు పన్నిన కుయుక్తులను ఆమోదించజాలనని ఖోసోగారు వ్రాశారు.

జిన్నాహత్యాప్రయత్న నిరసనతీర్మానం

జిన్నాగారిని హత్యచేయడానికి యీమధ్య జరిగిన ప్రయత్నమును యీ సభవారు తీవ్రంగా నిరసిస్తున్నారు. ముస్లింజాతిగమ్యస్థానమును చేరగలిగేలాగు దానిని నడిపించే మిత్తం జిన్నాగారి ప్రాణాలను కాపాడినందుకు ఈసభవారు అల్లావారికి కృతజ్ఞతాపూర్వకవందనాలను చేస్తున్నారు, అనే తీర్మానమును ఈవాళ సాయంకాలం కరాచీలో జరిగిన రాష్ట్రీయ ముస్లింలీగుసభలో సభ్యులు యేకగ్రీవంగా ఆమోదించారు. ఈ సభకు సింధుమంత్రులలో ముస్లిములందరున్నూ వచ్చారు. అన్నిజిల్లాలనుంచిన్నీ ప్రతినిధులు కూడా వచ్చారు.

స్వస్తిక్ మార్కు

కలకత్తా, సెప్టెంబరు 11:—

భారతదేశంనుంచి విదేశాలకు యెగుమతి చేసే వస్తువులకు స్వస్తిక్ ట్రేడ్ మార్కు వెయ్యటం ఉత్పత్తిదార్లు మొదలెట్టుచెయ్యాలని వాణిజ్యసంఘాలను భారతప్రభుత్వ వాణిజ్య సంఘం కోరెనట. స్వస్తిక్ మార్కు భారతదేశంలో పూర్వకాలంనుంచీ వస్తూన్నా అది సంపత్ నిమ్నమైనా భారతదేశం వెలుపల దేశాలు దురభిప్రాయపడి పోతుంది. అందువల్ల భారతవర్తకులు ఈ విషయాన్ని గమనించాలి.

చైనాలో ఏకపక్ష ప్రభుత్వపద్ధతి అంతమగును

చుంకింగ్, సెప్టెంబరు 13:—

యుద్ధానంతరం ఒక ఏడు తరువాత చైనాలో ఏకపక్ష ప్రభుత్వపద్ధతి అంతమగునని ప్రచారమంత్రి చాంగ్‌టోఫూగారు ఆదివారం రాత్రి చెప్పిరి. క్రొత్త రాజ్యాంగ విధానము ఆమోదించుటకు కుమింగ్‌టాంగు కార్యవర్గము యుద్ధానంతరం జాతీయకాంగ్రెసును జరుపతీర్మానించినది.

చైనాఅధ్యక్షునికి మెట్టపైన్యాలు చైనాకనుకూలదళములపై సర్వసే

సమ్మెకట్టుడని కూలీలను ప్రోత్సహించుట

నంద్యాలకమ్యునిస్టులపై కేసు

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, సెప్టెంబరు 8:— ఇండియా రక్షణచట్టముక్రింద జాతీయ పోలీసువారిచే అరెస్టు గావింపబడిన కమ్యూనిస్టుపార్టీ సభ్యులను నలుగురి సోమశేఖరరావు, వాసిరెడ్డి బాపయ్యగార్ల కేసు విచారణ ఆడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు యగు శ్రీ ఏ. కామేశ్వరరావుగారి యెదుట నిన్నటిరోజున యిచట ప్రారంభింపబడెను. జాతీయ ప్రాజెక్టు పనులందలి హెడ్ కూలియగు ఫకీర్ సాహెబు అనువారు ప్రాసిక్యూషను సాక్షిగా విచారింపబడిరి.

ఆహార ధాన్యమును ఎక్కువగా పండించు పుష్యమాసమునకు సంబంధించి జాతీయ సబ్ తాలూకాయందలి పాలేరు ప్రాజెక్టుపని ప్రారంభించబడియున్న దనియు, ముద్దాయిలు 22-7-43 వ తేదీన అచటికివెళ్లి, అచట పనిజేయుచున్న దాదాపు 1150 కూలీలతో చేసిన పనిని బట్టి నిర్ణయించి యిచ్చు కూలీ పద్ధతిని గాక, రోజాకూలీ పద్ధతిని ఎక్కువగా అధికార్లు యిస్తనిచో పనిమానుడని కూలీలకు బోధించిరనియు, తత్ఫలితముగా దాదాపు 600 కూలీలు సమ్మెజేసిరనియు, అంగుచే వారు ఇండియా రక్షణచట్టము (34-6 H H) నుల్లంఘించిరని వారిపై చార్జిషీటు పెట్టబడియున్నది.

స్థానిక న్యాయవాదియగు శ్రీయుత డి. జి. నాగరాజరావు ఎం. ఏ. బి. యల్. గారు ముద్దాయిల తరఫున కేసు నందు వాదించుచున్నారు. ముద్దాయిలను జామీనుపై విడుదల జేయవలసినదని దరఖాస్తుజేయగా నిరాకరింపబడెను. కేసుమిగత విచారణకై యీనెల 16 వ తేదీ కర్నూలుకు వాయిదా వేయబడెను.

నంద్యాలలో రేషనింగు

15 వ తేదీనుండి అమలులోనికి రావచ్చును

(మా విలేఖరులవద్దనుండి)

నంద్యాల, సెప్టెంబరు 8:— ఆహారధాన్య సమస్య యీ పురమున యింకను యిబ్బందిపరముగనే యుండుచున్నది. సర్తుకార్డు లున్నవారికి విక్రయింపబడుచున్న మూడు లైసెన్సు దుకాణములు, మోడరేటివ్ ప్రొవిజన్స్ స్టోర్సునందేగాక, మునిసిపల్ ఆఫీసుదగ్గర ప్రతిరోజు 8 బస్తాల బియ్యమునూ, చౌకడిపోయందు ప్రతిరోజు 8 బస్తాల జొన్నలు, 4 బస్తాల బియ్యము, 4 బస్తాల శనగలు, ఒక్కొక్కరికి నాలుగు అణాల ప్రకారము విక్రయింపబడుచున్నవి. 26 వేల పైగా జనాభాగల యీ పురమున ప్రస్తుతము విక్రయించుచుండు ధాన్యము చాలక, ప్రజాసామాన్యము మిక్కిలి యిబ్బంది చెందుచున్నారు.

ఈనెలనుండి ఎక్కువ కోటా బియ్యమును యీ పురమునకు అధికార్లు అనుమతిచిరని తెలియనగుచున్నది. యీ పురమున ఆహారధాన్యము రేషనింగును అమలుజరుపవలయు వివరములను రివిన్యూ డిపార్టుమెంటువారు సేకరించియున్నారు. యీనెల 15 వ తేదీనుండి ఆహారధాన్యపు రేషనింగు యిచట అధికార్లు అమలుజరిపెదరని తెలియుచున్నది.

భిక్షుకుల సమస్య

యీ జిల్లాయందు ఆర్థికపరిస్థితి మిక్కుటమగుటచేతను, ఆహారధాన్యము కొనలేనంతలభింపకుండుటవలనను, ప్రస్తుతమున యీ పురమందు భిక్షగాండ్లు చాలా ఎక్కువయియుంటున్నారు. తల్లులు పిల్లలు గుంపులు గుంపులుగా జేరి యిండ్లచెంత భిక్షమునకై బతిమాలుచుండుట రోజంతయు గానవచున్నది.

యిటీవల గోల్డ్ మెడల్ యజమానియగ శ్రీయుత పి. సి. సుబ్బారెడ్డిగారు తమ రావాసాలజ్జిచెంత ప్రతిరోజు దాదాపు 200 భిక్షుకులకు బియ్యముగంజి పోసి వారి మన్ననకు పాత్రులగుచున్నారు.

కర్నూలుజిల్లా క్షామం

ఆంధ్రమహాసభకు విజ్ఞప్తి

(మా విలేఖరులవద్దనుండి)

నంద్యాల, సెప్టెంబరు 7:— కర్నూలుజిల్లా ఆంధ్రమహాసభ కార్యవర్గమువారు అధ్యక్షులను శ్రీయుత రాజా పెద్ద సుబ్బరాయుడుగారి అధ్యక్షతను ఆదివారముసాయంకాలమున యిచటి శ్రీమారుతి న్యాయామను మండలియందు సమావేశమయి, ఈ జిల్లాయందలి క్షామ నివారణ కేంద్రములలో నున్న ప్రజలకు రు 4,000/- ల విలువగల గుడ్డలను వుచితముగా పంచుటకు తీర్మానించిరి. నంద్యాలపురమున చేతి- కాగితపరిశ్రమ స్థాపించ తీర్మానించబడెను. జిల్లాయందు క్షామపరిస్థితులు నానాటికి తీవ్రపడుచుండుటచే యింకను ఎక్కువగా విశ్రమమును, ఆహారధాన్యమును ఈ జిల్లాకు ప్రత్యేకింప సహాయపడవలసినదిగా ఆంధ్రమహాసభవారిని కమిటీవారిని కోరిరి.

క్షామ నివారణ కేంద్రములను వచ్చే సంవత్సరమువరకును పొడిగించవలసిన దని ప్రభుత్వమువారిని కమిటీవారు కోరిరి. రాయలసీమయందలి క్షామబాధితులకు సకాలమున వుచితే నివారణ చెలకొల్పినందులకు ఆంధ్రమహాసభవారికి కమిటీవారు తమ కృతజ్ఞతను తెలియపర్చిరి.

భీమవరం తాలూకాలో 'కింక' వ్యాధి

భీమవరం, సెప్టెంబరు 9:— భీమవరం, నర్సాపురం తాలూకాలలో 'కింక' వ్యాధి తిరిగి వ్యాప్తమై మమ్మల్ మైనవార్త వచ్చినది. ఈ రోగమునకు అనేక పశువులు గురియై పలుపశువులు మరణమునకుకూడ పాల్పడుచున్నవట. స్థానిక పశువైద్యాధికారులు శ్రీ వైదాన వెంకటరత్నంగారు ఈరోగనిర్మూలనమునకై పశుపరిరక్షణకొరకై నిత్యమూ సంచారముచేస్తూ తగినకృషి చేయుచున్నారు. ప్రస్తుతము ఈ ప్రాంతములో పెరిగిన పశుసంఖ్యనుబట్టి భీమవరంలో ఒక పశువైద్యశాల ఉండినచో తప్ప, పశుసంరక్షణకు తగిన సహాయము జరుగదనే అభిప్రాయముతో ఇటీవల ఈ ప్రాంతములకు విచ్చేసిన జిల్లా పశువైద్యాధికారులను గ్రామస్థులు కొందరు కలుసుకొని ఈ విషయము వారితో వెల్లడించిరి. అందు మీదట శ్రీ ఆఫీసరుగారైన శ్రీ యస్. కృష్ణమూర్తిగారు ఈ విషయము సావధానముగా విని స్థానిక పంచాయతీబోర్డువారు కనుక 2400 లు ప్రభుత్వమునకు ఇచ్చుటకు సిద్ధపడియడల ఇచ్చట ఒక పశువైద్యశాల స్థాపించు ఆవశ్యకతలు కలుగగల దని చెప్పినట్లు తెలిసినది.

నసనకోట క్షామకేంద్రం

ధర్మవరం, సెప్టెంబరు 10:— ఈ తాలూకాలో ఈ నెల మొదటితేదీనుండి నసనకోటయను గ్రామమున క్రొత్తగా క్షామనివారణకేంద్ర మేర్పాటు చేయబడినది. దీనితోపాటు ఈ తాలూకాలో ప్రస్తుతము ఆరు కేంద్రములైనవి. అవి యేవనగా 1. కనుముక్కల, 2. కర్లోపల్లె, 3. నసనకోట, 4. మాల్యవంతము, 5. తాడిమర్రి, 6. దంపెట్ల ఈ కేంద్రములలో సహాయము పొందువారి సంఖ్య ఇరువదివేలకు మించినట్లు తెలిసినది.

ధర్మవరంలో వర్షాలు

ధర్మవరం, సెప్టెంబరు 9:— 12 దినములనుండి ప్రతిదినము కొంచెముగనో గొప్పగనో వానపడుచునే యున్నది. కాని యీ వానయంతయు 4 తేదీ పశువులకు మించకున్నది. ఇక్కడికి దక్షిణ భాగమున కొన్ని పల్లెలలో ఇంతవఱకు ఒక పశువునకూడ కురవలేదని తెలిసినది. పశువులకు పచ్చికపడుటకు మాత్ర మీ వాన బాగుగా నుపయోగించును.

నూళ్లూరుపేట

సెప్టెంబరు 8:— స్థానిక పంచాయతీ బోర్డు స్పెషలు ఆఫీసరు శ్రీ యస్. వి. శివయ్యగారి పిడ్కోళ్లనిమిత్తం 7 వ తేదీ అల్పాహారవిందొసంగబడెను. వారు గ్రామమునకు చేసిన సేవను ప్రశంసిస్తూ చాలామంది ఉపన్యసించిరి.

నూళ్లూరుపేట హోల్టు ఇన్ స్పెక్టరు ఆఫీసుకు చెందిన రికార్డులను అపహరించి అమ్మినందులకుగాను హోల్టు జవాను నరసిమ్హులు అను నతనిపై తెచ్చిన నేరమునకుగాను ఈదినం నూళ్లూరుపేట సబుమేజస్ట్రేటు ముద్దాయికి నాలుగునెలల కఠినశిక్ష విధించిరి.

నరసారావుపేట

సెప్టెంబరు 9:— స్థానికవర్తక సంఘమువారు కరువుఖండు పసూళ్లనుండి కొంత సొమ్మును దీనికు చొకగా ధాన్యము నమ్మి విక్రయించుచున్నారు. మరియు మిగిలిన సొమ్ములో సుమారు పక్షం దినములనుండియు నిరుపేదలకు జావగాని పోయుచున్నారు.

స్థానిక డెప్యూటీకలెక్టరు జనాబ్ రహీంతుల్లా సాహెబుగారు తెనాలికి బదిలీకాబడిన సందర్భమున ఆఫీసర్ల క్లబ్బువారు తమ క్లబ్బునందును, పోలీసుడెప్యూటీ సూపరెంటుగారు తమ బంగళాయందును, మరియు గౌరవించిన అదివారమున స్థానికవర్తక సంఘమువారు మి. పొరయ్య, బ్రదర్సువారి మేడయందును అల్పాహారవిందులను ఏర్పాటు జేసిరి.

నూతన వ్యవస్థ- 'బహా' తత్వం

శ్రీమతి షిరిన్ ప్రసంగం

చెన్నపురి, సెప్టెంబరు 11:— శ్రీమతి షిరిన్ భజ్జా (బొంబయి) నిన్న సాయంత్రం చెన్నపురి ఆంధ్రమహాసభలో 'నూత్నవ్యవస్థ'ను గూర్చి ఉపన్యసించారు డా॥ మహాదేవన్ గారు అధ్యక్షత వహించారు.

శ్రీమతి షిరిన్ ఉపన్యాసం

శ్రీమతి షిరిన్ తమ ఉపన్యాసంలో ఇల్లా చెప్పారు:— ఈ ప్రపంచయుద్ధంలో ప్రపంచ బహా - ఉల్లా - 60 కోట్లు ప్రజానీకము మాడుతుందనీ నూత్న వ్యవస్థలో కనయొక్క విశ్వజనీనతత్వం వ్యాప్తి చెందుతుందనీ, మళ్లీ 200 ఏండ్లదాకా యుద్ధం రాదనీ వాక్రుచ్చాడు. ఈ బహాయతపితామహుడు మీర్జా ఆలీమహమ్మద్ (షిరాజ్) 1820-50 వరకు జీవించాడు. ఈయన ముక్తికి వారి కాబట్టి ఇతనిపేరు 'బాబ్' అయింది ఇప్పుడు ప్రపంచంలో మతమంటే విశ్వాసం లేకుండటంవల్లనే ఇంత రక్తపాతం అవుతోంది. బాహా-ఉల్లా చెప్పిన ప్రకారం మనం సరిస్తే నూత్న వ్యవస్థలో హెచ్చుతగ్గులు అనేదికాని, ఏడించేవాడు పడితుమాగాని, ఉండదు. అంతర్జాతీయ సర్మసంస్థ బయటిఉంటుంది. ప్రతిదేశంనుంచీ ప్రతినిధులు అక్కడకు వెడతారు. వారి సత్యాలు ఆ సంస్థేభరిస్తుంది. అందువల్ల ఏ దేశంవారాదేశానికిగాక యావత్ప్రపంచ సౌఖ్యానికి, శాంతికి బాగ్యులు అవుతారు ఏదేశంకోసం ఆదేశపు ప్రతినిధులు పాడపడి విశ్వశ్రేయానికి విస్మరించటంవల్లనే ఇదివరకు జాతిసంస్థ శిథిలమైంది. ఏ జాతిగానీ విస్తృతమైతే శాంతి యుతంగానే ధర్మసంస్థవారు ఆ దేశ సరిహద్దులను పెంచవచ్చు. అన్ని దేశాలు నిరస్త్ర మొనర్పబడుతయ్ విశ్వశ్రేయం, విశ్వ కల్యాణం, విశ్వమానవ ప్రేమ విలసిల్లుతవి. ఏకమతం, ఏకభాష ఏక పరిపాలన ఉంటుంది. మూఢాచారాలు, సంకుచితసంస్థలు, కర్మకాండలు ఉండవు. ఒక్క దేవుడే ఆరాధ్యుడౌతాడు. ఇట్టి వ్యవస్థ జనకుడైన బహా ఉల్లాను 30 వ ఏటనే ఇరాకులో టార్టర్లు 750 ఫిరంగిగుండ్లచే కాల్చివేశారు. అతని ఉపదేశాన్ననుసరించి పడుస్త్రీ భాగుందాలు, కక్షులు, కార్పణ్యాలులేక కల్యాణప్రదమైన వ్యవస్థ విరాజిల్లుతుంది.

డా॥ మహాదేవన్ గారు స్వార్థం అంతమైతేనే ఏ మతమైనా నిలువగలుగుతుందనీ, ఒక ఆచారం, ఒక కర్మకాండ, ఒకసంస్థ లేనిది మతమే కాదని అన్నారు.

మదరాసు యుద్ధప్రదర్శనము

12 రోజులలో పదిలక్షల మంది వీక్షకులు వచ్చారు

మదరాసు, సెప్టెంబరు 12:— మదరాసు యుద్ధకార్యాల ప్రదర్శనం ప్రారంభమై నేటికి 12 రోజులయింది. ఇ యీనెల మొదటి తేదీని ప్రారంభమైంది. ఈనెల 15 తే ఆఖరు రోజు. మరి కొన్ని రోజులవరకున్న దీనిని జరపవలెనని చాలమంది ప్రభుత్వం వారిని కోరారు గానీ అందు జరుగవలసిన తొందర పనులవలన దీనిగడువును హెచ్చించడానికి ప్రభుత్వం అంగీకరించలేదు. నేటివరకు అనగా యీ 12 రోజులలోను పది లక్షలమంది ప్రజలు వచ్చి చూశారు. నేడు మూడులక్షల మంది వచ్చారు. ఇంత హెచ్చుమంది యిదివరకే ఒకరోజునా కూడా రాలేదు. సాయంకాలం 4 గంటలకుగాని ప్రదర్శనం జరిగే ఆవరణలోకి ప్రజలను రానియ్యరని అందరికీ తెలిసినప్పుడు ఈవారి మధ్యాహ్నంనుంచిన్ని ప్రజలు తండోపతండాలుగా అన్ని వేపులనుంచిన్నీ వస్తూనేవున్నారు. నాలుగుగంటలకు పూర్వమే చుటుపట్ల రోడ్లున్ను మైదానమున్ను ప్రజలతో పూర్తిగా నిండిపోయాయి. సరిగా నాలుగు గంటలకు మూడు ద్వారాలను తెరిచారు. నిముషానికి 3000 మంది వంతున ప్రజలందరున్ను ఒక ప్రవాహము వచ్చినట్లుగా ఆవరణలోకి వచ్చారు. 5 గంటలయేసరికి ఆవరణ అంతా పూర్తిగా ప్రజలతో నిండిపోయింది. మందంగా పవహిస్తున్న నరమయమైన నదిలాగు అది కనపడ్డది.

కార్పొరేషను కార్మిక సంఘం

మదరాసు కార్పొరేషను యూనైటెడు లేబరు యూనియను సర్వసభ్య సమావేశం 11 వ తేదీన జరిగినపుడు యీ దిగువ తీరు కార్యనిర్వాహకులుగ ఏకగ్రీవంగా యెన్నుకొనబడిరి:—

అధ్యక్షులు, వి. అప్పారావు, ఉపాధ్యక్షులు, కె. కల్యాణరామను, ఎస్. రోసయ్య, కోశాధికారి, రామచ్చాలు, ఎ. కరుణాదరు, కార్యదర్శులు, తట్టా వెంకటరాఘవాచారి, కె. వెంకటేశ్వర్లు, అర్గనైజింగు కార్యదర్శులు, ఎ. వి. కుమారు, బి. తిరుపలు గార్లు.

కార్పొరేషను కమిషనరువద్దకు రాయబారము పెడలుటకు ఒక ఉపసంఘము నియమింపబడెను.

ఆర్. వెంకటరెడ్డిగారు

పెరోలుపై విడుదల

చిత్తూరు, సెప్టెంబరు 12:— చిత్తూరులో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారు మదురు 1 నెలనుంచి ఆమరణాంతం నిరాహారదీక్ష చేపడింపబడుచుండి యిటీవల చాల జబ్బుస్థితిలో నుండిన తమ కుమార్తెను జూచుటకై ఒకనెలరోజుల పెరోలుమీద విడుదలకాబడి నిన్నటిరాత్రి చిత్తూరుకు వచ్చి చేరిరి. శ్రీ రెడ్డిగారు సంవత్సరముక్రిందట ఇండియా డిఫెన్సు చట్టముక్రింద అరెస్టుచేయబడి వేలూరు సెంట్రల్ జైలులో డిటెన్యూగానుంచబడిరి.

శ్రీ కె. కోటిరెడ్డిగారి పెరోలు మరివాడునెలలు

కడప, సెప్టెంబరు 12:— శ్రీ కె. కోటిరెడ్డి, ఎం. ఎల్. ఏ గారికి పెరోలు మరలా మూడుమాసములు ప్రభుత్వమువారు పొడిగించిరి. (స్వ. వి.)

మదరాసు రేడియో

(14-9-1943 మంగళవారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 ఎస్. ఎస్ రంగనాయకి, ఎస్. ఎస్. రుక్మిణి.

మ. 1-40 రికార్డులు. 2-10 ఎం. ఎస్. చంద్రశేఖరయ్య. 3-0 గం. రికార్డులు.

సా. 4-30 పిల్లలకై ప్రసారం. (తెలుగు) 5-0 రికార్డులు. 5-30 బి. రామరత్నం. 5-15 రికార్డులు. 6-45 కె. ఎల్. సైగల్ రికార్డులు. 7-0 ఎస్. ఎస్. రంగనాయకి, ఎస్. ఎస్. రుక్మిణి. 8-0 టి. ఆర్. మహాలింగం (మురళి) 9-15 వార్తలు. 9-45 ఇంగ్లీషు ఉపన్యాసం. 10-0 ఎం. ఎస్. చంద్రశేఖరయ్య.

(60 98; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 ఉడిపి లక్ష్మీబాయి.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 2-30 మదరాసు 1 లో వలె 3 5 తెలుగులో వార్తలు.

(48 73 మీ.) సా. 6-0 పాటలపాఠం 7-0 యుద్ధవిమర్శ. 7-10 గ్రామస్థులకై ప్రసారం. 7-25 తెలుగులో వార్తలు 7-35 రికార్డులు. 7-45 నుండి 9-30 మదరాసు 1 లో వలె.

(60 98 మీ.) రా. 9-30 రికార్డులు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 13:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు) క్రొత్తరకం పెషిఁపప్పు ఆఫీసురకం	
,, ,, ,,	85-0-0 90-0-0
,, బజారుధర ,,	93-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కరకం	175-0-0
ఎక్స్ పెల్లర్	190-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	16-6-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు సర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం	205-0-0
చక్కెర	
కాన్పూరు	43-15-3 46 5

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, సెప్టెంబరు 13:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ. పై
54/2 నిప్పాన్ చలవరకం	37-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150
(ఏ) స్టాకులేదు (150 నెం. 1) జోతి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	18-12-0
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదరంగు	12-8-0
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	21-7 0
80 నెం (5 పౌనులు)	29-0-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	17-12-0
40 నెం కామధేను (10 పౌ)	24-4-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	23-0-0
60 నెం కొత్తారి	23-12-0
60 నెం ధనలక్ష్మి (5 పౌ)	స్టాకులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	,,
80 నెం. పయనీరు (5 పౌనులు)	,,
80 నెం.	30-0-0
100 నెం. పయనీరు	,, స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	46-0-0
28 నెం (10 పౌ)	20-0-
30 నెం ,,	20-8-0
32 నెం ,,	21-6-0

R.

1860 సం॥లో

గ్లాడ్‌స్టన్ ఏమన్నారు?

ఎవరికీ తెలియదు. కాని

సన్లయి మిత్రుగా వున్నప్పుడు

ఆహారపదార్థాలను సక్రమంగా పంచడానికి

రేషనింగే ప్రశస్తమైన విధానం.

ఏజెంట్లు కావలెను

మద్రాసుప్రెసిడెన్సీ, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలో, ధారాళమైన షరతులపై ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపింపబడినది) పెద్ద మ్యూచుయల్ భీమాకంపెనీ తరపున ప్రాతినిధ్యము గొని పనిచేయుటకు ఏజెంట్లు కావలెను.

వివరములకు:

ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్స్, చీఫ్ ఏజెంట్లు:

బొంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, శేలం.

పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదధూమణ, పీటూరి వానుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో గూడికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5 0-0 మనియార్డరు పంపి దగ్గర రైల్వేస్టేషన్ పేరు తెలుపునెడల బార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిరి.



మూడు ఏండ్ల క్రితము తయారుచేయుటకు ఆరంభించిన డగ్గరనుంచీ టి. వి. యస్. గ్యాస్ ప్లాంట్ల అమ్మకము 4000ల వరకు ప్రాకినది. ఇది—స్వరూప నిర్మాణములోగల ఉత్కృష్టత, పనిచేయడములోగల పొదుపు—మాటలేవీ, రుజువు చేయలేనంతగా వీటిని పై అంశమే రుజువుచేసినది. మోటారులకు అయే ఖర్చులు తగ్గించి, కావలసినంత సంచార స్వాతంత్ర్యాన్ని యిస్తూ నేడు టి. వి. యస్. యూనిట్లు ప్రయాణికులు—సరకుల—రవాణాకును, వందలకొలది స్వంత మోటారు దారులకును కావలసినంతగా అమోఘమైన సేవచేస్తూవున్నవి.

టి. వి. యస్. డిజైనులో అధునాత్యమైన శిల్పాభివృద్ధి యిమిడివున్నది.

ప్రత్యేకాంశాలు

- స్టార్టింగ్ సులభం:— ఇతర వాటికన్న చాలా తక్కువకాలం పడుతుంది.
- ట్రిపుల్ ఫిల్టరేషన్:— మరియే యితర యూనిట్లూకూడా వదలాయేలేనంతగా గాసు శుభ్రంచేస్తుంది.
- ఉచిత సహాయం:— ఇండియా అంతటా డిస్ట్రిబ్యూటర్సు అందరివద్దనుంచీ యీ సదుపాయం పొందవచ్చు.
- బరువు తక్కువ:— బరువు తూచి పంచినట్లుగా అన్ని వైపులా సమానంగా వుంటుంది. ప్రైవు అరగడం తగ్గిస్తుంది. బ్రేకేసే సదుపాయాన్ని యెక్కువ చేస్తుంది.
- నీటైన స్వరూపం:— రెండు వైపులా వాకేలాసమానంగా వుండే ముచ్చటైన ఆకారం.

దీని పనితనాన్ని ఉపయోగాన్ని చూపమని డిమాన్స్ట్రేటర్లని అడగండి.

పోర్టబుల్ సర్ గాస్ మోటర్సుకొనే ముందు

T.V.S

టి. వి. యస్. యూనిట్ల గురించి యోచన చేయండి.

(వాడ్డలు, బారీలు వదలియుపయోగము)

టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ లిమిటెడ్,

T. V. S.-K.-5 TG. మదుర అండ్ మదరాస్

ఉచితము! ఉచితము!

ప్రశస్తమైన లివర్ స్ట్రిస్టువాచీలు స్విడ్జర్లాండులో తయారైనవి.

10 సంవత్సరములు గ్యారంటీ.

రు. 1000 లు పందెము అద్భుత పరిశోధన

మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సులభాయాసంగా సాధించగలరు. అది యెటువంటి గండం నుండైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధులను సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. వేయేల యిది కేవలం అంగరక్ష.

వెల రు. 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.

రు. 5-0-0 లకు. 8 రు. 18-0-0 లకు. 12

ఈ ఉంగరాన్ని అందరు కొనేటంగుకుగాను మా యేజంట్లకు ఒక నిజమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా నుండును. 10 సంలు గ్యారంటీ యివ్వబడును.

ఒకటి లేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఖర్చులు రు. 0-13-0. అధికము. మూడు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఉచితము.

మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలంలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంత బాధ్యతపైన బాగుచేయించెదము. E (2-85)

EASTERN ARTS ACADEMY,

A. NO. 233, LAHORE.

ఈ యన

ఒక్కడే వారి కుటుంబములో ఆర్జనపరుడు. అతడు చిరంజీవియై, మంచి అదృష్టవంతుడుగా నుండవలెనని మేము కోరుచున్నాము. కాని ఇప్పుడు పరిస్థితులు అస్థిరముగా నున్నవి. అతని కేమైన సంభవించినచో ఆయన కుటుంబమును చూచువా రెవరు?

ఆయన భీమా చేసికొన్నచో

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీవారే.

నేషనల్ ఇన్సూరెన్సు

కంపెనీ, లిమిటెడ్.

7, కౌన్సిల్ హౌస్ వీధి, కలకత్తా.

మద్రాసుబ్రాంచి : 362 చైనాబజారురోడ్డు, ఎస్ప్లనేడు, మదరాసు.

వైవాహిక సౌఖ్యాన్ని ద్విగుణీకృతంగా అనుభవించటానికి

"డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" వాడండి

నిరపాయమైనవి. త్వరగా గుణమిచ్చును, "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" గొప్ప విలువైన టానికు. అవి నిమిషమాత్రంలో, మంచి జవసత్వాలొసంగును. ఈ మాత్రలు ప్రతిరోజు పుచ్చుకొని వైవాహిక సౌఖ్యాన్ని అనుభవించండి. యువకులైనా, వృద్ధులైనా సరే, "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" తృప్తికరంగా గుణమిచ్చును. వెల రు. 10/- పోస్టేజి ప్రత్యేకము మంచి డెపిస్టులందరు అమ్ముతారు.

ఏజంట్లు : అప్పా అండ్ కంపెనీ, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

రాయలసీమ కరువు
ఆగస్టులో ప్రభుత్వసహాయం

మదరాసు, సెప్టెంబరు 18:—

ప్రభుత్వప్రకటన యిట్లు నలదు:—

ఆగస్టుమాసంలోగూడ బళ్లారి, అనంతపూరు, కర్నూలుజిల్లాలందు కొద్ది భాగాలలో వానలులేక కరువుబాధ యెక్కువగనుండెను. ఆ నెలలో బళ్లారిజిల్లాయందు 30, అనంతపురంజిల్లాలో 25 (1 శాతపు) కర్నూలు జిల్లాలో 8 సహాయ కేంద్రములందు పేదవారికి పనులు కల్పించబడెను. బళ్లారిలో 1,88,678 పనివారు 51,228 ఆశ్రితులు, అనంతపూరులో 98,946 పనివారు, 31,203 ఆశ్రితులు, కర్నూలులో 41885 పనివారు 9,105 ఆశ్రితులు ప్రతిదినం సహాయంపొందిరి. ఆగస్టులో కరువుపనులకు 30,71,998 రూపాయల ఖర్చు మంజూరు చేయబడెను. ఇరికొత్త వస్తురూపంలో కూలియివ్వబడెను. 1942 లో ఇండియను సివిల్సు ఫ్రామును ట్రస్టునుండి 20,000 అందినవి. అదికాక 1 లక్ష రూపాయల వస్త్రములకు ఆనిధినుండి మంజూరు చేయబడింది. రెడుక్రాసువారు కరువు శిబిరాలందు కొందరు బిడ్డలకు డబ్బాపాలు యిచ్చుచున్నారు. సర్వంట్సు ఆఫ్ ఇండియా సొసైటీవారుగూడ సహాయం చేస్తున్నారు.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన దేవిమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్లకవరుసహా పంపుటకు రు 1/12/- పంపిన ఫలితం నెలలవారీ రు 2

పండిత నేమాని సోమేశంశర్మ, కాకినాడ

తపనాషి (క్వినోఫేజి) అనేక మంది సివిల్ సర్జనుల చేతను ఐ. ఎం. ఎస్. ఆఫీసర్లచేతను నెక్కురు పరీక్ష చేయబడిన తరువాత అన్నిరకముల మలేరియా జ్వరములకు 'క్వినైను' బదులుగా వాడవచ్చునని రుజువు కాబడియున్నది.

శర్మన్ మెడికల్ హౌస్, లూధియానా
SHARMAN MEDICAL HOUSE, LUDHIANA. (Pb.)

కావలెను

గొప్పరకము సిగరెట్లు, బూట్ పాలిష్, సిరా, పెట్రోలు, & కిరోసిన్ బిళ్లలు, మంచివూలు, గడియారాలు వగైరాలకు ప్రతిపట్టణములోను ఏజెంట్లు, సబ్ స్టాలు, ఆర్గనైజర్లు ఇన్స్పెక్టర్లు కావలెను. మరతులు వగైరాలకు వ్రాసి తెలిసికొనుడు. F 1 (2-85)

FEDERAL INDUSTRIES,
P. B. 330, LAHORE.

నియో-వరోల్

శరీరాన్ని, నరాలను బలపరచును. ఆకలి పెంచుటకు తూరం వృద్ధిపరచును. కళేబరంలో బలమిస్తు, ఖనిజాలలోటును పూర్తిచేయు టానిక్కు. బలహీనాన్ని త్వరలో అంతమొందించి, రోగికి మానసికంగా, వెంటనే, మార్పును కలుగజేసి, పై ధ్యాన్ని చేకూర్చును. (1)

RAYMANN LABORATORIES,
Post Box No. 12210,
Calcutta.

సోలడిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.





ఇటలీ రాయబారాలు
(1-వ పేజి తరువాయి)

పతిని చెరనాలనుండి విడుదలచేసి ఇటాలియనుసేనాధిపతితో పంపిరి. ఇటలీ తిరిగి వలసినదని ఈ బ్రిటిషుసేనాధిపతిని ఇటలీవారు కోరలేదు. బ్రిటను రావలసినదని కూడని బ్రిటిషుప్రభుత్వమువారు కోరి, ఆతనిని కడుంగడు రహస్యముగా నంచిరి.

ఇటలీ ప్రశ్నోత్తరము

లిస్బను వచ్చిన రెండవ ఇటాలియను సేనాధిపతి ఆల్జీర్సునందలి జనరల్ ఈసెన్ హోవరుకార్యస్థానమునకు పంపబడెను. ఇచ్చ యిట్లుండె మొదటి ఇటాలియను సేనాధిపతి ఇటాలియనుప్రభుత్వమువారి ప్రత్యుత్తరముతో నిసిలీ వచ్చెను. జనరల్ ఈసెన్ హోవరుప్రతినిధులను, వారితోనున్న రెండవ ఇటాలియను సైన్యాధిపతియు ఆతనికలిసికొనిరి. ఇటాలియను ప్రభుత్వ మిచ్చిన ప్రత్యుత్తర మేమనగా "ఇటలీ స్వతంత్రదేశముగా వ్యవహరింప వీలైయుండినచో మిత్రమండలివారు చెప్పినట్లుచేయ నిర్ధముగానుండెడిది. కాని ఇటలీ జర్మనులవశమునున్నది. నక మిత్రదేశములవారు ఇటలీ గడ్డపైదిగుటకు పెట్టుటకు పూర్వము యుద్ధ విరామమును ప్రకటింప వీలులేదు."

యుద్ధవిరామ ఒడంబడికపై ఇటలీ సంతకము

ఈ ప్రశ్నోత్తరమును విచారించి, తమ మేర్పాటును మార్చుకొన వీలులేదని మిత్రమండలివారు తెలిపిరి. 24 గంటలలోపుగా సమాధానము చెప్పవలెననిగూడ కోరిరి. ఈ ప్రభుత్వమును ఆలోచించుటకు ఇటాలియను మంత్రులారోము తిరిగి వెళ్లెను. యుద్ధవిరామపు ఒడంబడికలో సంతకము చేయుటకు తమ ప్రతినిధులు తిరిగి వత్తునని మరునాడు రహస్యమార్గమున ఇటలీవారు ఒక వార్త పంపిరి. యుద్ధ విరామపత్రికలో సెప్టెంబరు 8 వ తేదీన సంతకములు జరిగెను. ఆ నాటి వేకువజామున 4-30 కు బ్రిటిషు అష్టమసైన్యము ఇటలీగడ్డపై కాలుపెట్టి యుండెను. ఈ రాయబారముల విషయము సోవియటు ప్రభుత్వమునకును, అధినివేశ ప్రభుత్వమునకును మొప్పటి కప్పుడు తెలుపుచుండిరి. రాయబారములు జరుగుచుండగా కొంటు గ్రాండేరు లిస్బను వచ్చిరి. కాని ఆయనతో మిత్రమండలివారు రాయబారములు జరుపలేదు. ఆయన ఇటలీప్రభుత్వ ప్రతినిధిగా నుండలేదని తెలియుచున్నది. ఈ ఒడంబడిక సెప్టెంబరు 8 వ తేదీ సాయంకాలము 4-30 కు ప్రకటింపబడెను. ఇటలీసేన నేపిల్సువద్ద సెప్టెంబరు 8 వ తేదీ రాత్రి 8 గంటలకు దిగెను.

ఒడంబడిక షరతుల ఉద్దేశము?

జనరల్ ఈసెన్ హోవరుకార్యస్థానమునందలి రాయిటర్ ప్రత్యేకవిలేఖ యిట్లు వ్రాయుచున్నాడు.—

యుద్ధవిరామ ఒడంబడికలో 12 షరతులు కలవు. ఇటలీని యుద్ధమునుండి తొలగించి ఇటలీ చేయగల సైనికసహాయమంతియు పొందుటయే ఈ షరతుల ఉద్దేశ్యము. జనరల్ ఈసెన్ హోవరు చెప్పినట్లు ఇటలీ నాకాదళము మిత్రమండలివారిచే జిక్కినందుచేత ఒడంబడికవల్ల చాలా ప్రయోజనము కలిగినదనును. ఇప్పుడు మాల్టాలో మనకు బలీయమగు నాకాదళము కలదు. ఇటలీ నాకాదళము లొంగిపోవుటవల్ల స్కాపాస్లా, భారతమహాసముద్రము, పైరుతి పసిఫిక్కులందలి నాకాదళమును బలపరుచుకొన వీలగును.

గత కొలదివారములలో జరిగిన పరివర్తనలమూలకముగా ఇటలీలో మిత్రమండలివారికి యిదివరకుకంటె అనుకూలమగు పరిస్థితు లేర్పడెననియు, ఇటలీకొరకు ఘోరయుద్ధము సాగింప యిక పూనుకొన వీలగునని యనియు జనరల్ ఈసెన్ హోవరు చెప్పెను. తిగినంతమందిని ఇటలీలో దించి, ఇటలీప్రజలచే యగల సహాయము తోడ మనకు కిక్కిన ప్రదేశమును బలపరుచుకొనుట మిత్రమండలివారి ప్రస్తుత కర్తవ్యమై యున్నది. జనరల్ మాంట్గోమరీగారి సైన్యములు ప్రతిఘటన లేకుండ ముందుకు వెళ్ళుచున్నవి. ఆ ప్రదేశములో ప్రజలున్నట్లే కనబడుటలేదు. ఇటలీవిమానములను మిత్రమండలివారివశము చేయుట కొంత ఆటంకము కలదు. అదియేదనగా కొన్నిమాసములుగా స్వతంత్రమగు ఇటలీవిమానదళ మపదాతిదళము లేకుండెను. వానిని చిన్నచిన్న దళములుచేసి జర్మనుల క్రమవశమున నుంచుకొనిరి అని యధేచ్ఛగా పనిచేయకుండ పెట్రోలును రేషను చేసిరి.

యుద్ధములో ఇటలీని జర్మనులపై పుదీర్చినందుకు ముసులీనిపై ఇటలీప్రజల కాగ్రహము కలిగినట్లు యుద్ధవిరామ చర్యవల్ల స్పష్టముగా తెలియుచున్నది.

నెల్లూరు "ఘోషా" బండి కేసు
పోలీసు చర్యల్లపై సెషన్సుజడ్జి విమర్శ

నెల్లూరు, సెప్టెంబరు 9:—

నెం. జి. యు. 1105 పోలీసు బంట్రోతును వదలివేస్తూ నెల్లూరు సబ్ మేజిస్ట్రేటు నేడిన ఈ తీర్పువుమీద మునిసిపలు సానిటరీ ఇన్ స్పెక్టరు వై. అప్పయ్యగారు దాఖలుచేసిన రివిజను పిటిషనులో నెల్లూరు సెషన్సు జడ్జి, డబ్ల్యు. డబ్ల్యు. జారిసన్ ఐ. సి. యస్. గారు బుధవారంనాడు తీర్పు నివ్వగా యీ క్రింది అభిప్రాయాలు తెలిపిరి.

నుద్దాయి మరి ముగ్గురు పోలీసు బంట్రోతుల మీద వారు 1941 సంవత్సరం నవంబరు నెలలోనే సాంఘిక వైషమ్యాలు పెంచి అల్లరులు జరుగుచుండిన సమయమున ఉద్దాయులు 'ఘోషా' బండిలాగా ముసుగు వేసిన ఒకబండిలో దాగుకొనియుండి హిందువులపేటకువెళ్లి అక్కడ బండినుండి దిగినతోడనే చుట్టుప్రక్కల నిలచియుండిన జనులను లాఠీలతో మోదిరని పిర్యాదుచేయబడెను. 4 గురు పోలీసు బంట్రోతులమీద నంతితోలిన వానిమీదను కేసు తేబడెను. ముగ్గురు పోలీసులమీద మాత్రం కేసువిచారణ జరిగెను. తతిమయిద్దరు ఎవరని తెలియలేదు. నెల్లూరు సబ్ మేజిస్ట్రేటు ఆముగ్గురు పోలీసు బంట్రోతులు నిరపరాధులని వదిలివేసెను. రివిజను పిటిషను విషయమై సెషన్సుజడ్జి యీ క్రింది తీర్పు నొసగెను.

జరిగిన సంఘటనను గూర్చి 10 మంది గౌరవనీయులగు పురజనులు సాక్ష్యమొసగియున్నారు. వారందరు హిందువులై యుండుట ఆస్థలమందు తప్పనిదికాదు. సాక్ష్యమొసగినవారిలో ఒక రిటైర్డు తహశీల్దారు, ఒక ఉపాధ్యాయుడు, ఒక మునిసిపల్ ఉద్యోగి ఒక రివిన్యూబోర్డు గుమాస్తా, ఒక సిస్టెటు కమర్షియలుటాక్సు ఆఫీసరు యున్నారు. ఈ సాక్షులసాక్ష్యము ఏలక్షసదీయముకాదో కాంతాలాలు తెలుపబ్ మేజిస్ట్రేటు ప్రయత్నించలేదు. కేవలమని సాక్షుల వాఙ్మూలములను మేజిస్ట్రేటు ఆధారముగా తీసుకొనుకొండా కనిపోని ఊహలుచేసి ముద్దాయిలు నిరపరాధులని నిర్ణయించి వదిలివేయుటకు చాలా ప్రయత్నపడెను. అధికారుల భయమువల్ల కూడా అతడు చేసియుండవచ్చును.

పోలీసులు కేసు సాక్ష్యాధారములను నాశనమర్చి కాలయాపనముచేయ అన్యాయముగా యత్నించారు. గనక ముద్దాయిలకు కేసులో కోర్టువారెట్టి అనుకూలము చూపదగినదిగా లేదు.

ఈ కేసును సి. జే కబ్ గారు గాక వేరే మేజిస్ట్రేటు తిరిగి విచారణచేయవలెనని సెషన్సుజడ్జి తీర్పునిచ్చెను.

పుష్టికరమగు ఆహార ప్రమాణం లేదు
రేషనింగు స్కీముపై డాక్టరు అయకరాయుడుగారి అభిప్రాయం

బొంబాయి, సెప్టెంబరు 11:—

పుష్టికరములైన ఆహార పదార్థములను గురించి పరిశోధనలను చేయుటకు యేర్పరచబడిన పరిశోధనాలయం (లేబొరేటరీ) లాడైరెక్టరుగావున్న డాక్టరు డబ్ల్యు. ఆర్. అయకరాయుడుగారు నిన్న బొంబాయిలో జరిగిన ఆహారపదార్థాల రేషనింగు సభలో ఉపన్యసిస్తూ యీలాగు చెప్పారు.

ఇప్పుడు అమలులోవున్న రేషనింగు స్కీములు ప్రకారం ప్రజలకియ్యబడుచున్న ఆహారపదార్థాల మొత్తములను మామూలుగా ప్రజలు తినేమొత్తములతో పోల్చిచూచినపుడా యివి మిక్కిలి తక్కువగానే వున్నాయి. ఆహారపదార్థాలు దేశంలో తక్కువగా వుండడంవల్ల దేశమందంతటను ముఖ్యంగా కొన్ని ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యం కూడా చెడిపోయేటట్లు కనబడుచున్నది. ఇండియా ప్రభుత్వమువారి ఆరోగ్య సలహాసంఘమువారు దీనిని గురించి ఆలోచిస్తున్నారు.

దేశములో ఆహారపదార్థాల ఉత్పత్తి యింకా చాలా అధికమయేలాగు చేసేటకు ప్రయత్నించడములో యిదివరకే ప్రజలశక్తిని చాలా అధికంగా వ్యయపరిచారు. అదంతా వ్యర్థంగానే పోయింది. దీనికి ప్రత్యేకంగా ఘూసేన వంటి వక వర్గమున కేర్పరచవలెను. ఈవర్గంవారు సకీనపద్ధతుల ప్రకారం వ్యవసాయపు పనులను చేయవలెను. ఈలాగు చేస్తే ఆహారపదార్థాల ఉత్పత్తి చాలా అధికమవుతుంది. ఇండియాలో మొత్తమీద ప్రజలకందరికిన్నీ కూడా ఆహారపదార్థాలు సమృద్ధిగా లభించడం యిదివరకన్న కూడా జరగలేదు ఈ సమయంలో ఇండియాదేశం యిదివరకన్న పుడుగాని పూర్తిగాగాని దాదాపుగానైనా గాని స్వయంపోషకంగా వుండలేదు. కరువులు కాటకాలు లేనిరోజులలో కూడా మొత్తం జనసంఖ్యలో 100 కి 30 మందికి పూర్తిగాపుష్టి (కలోరీలు) కలుగడానికి కావలసినంత ఆహారం లభించడమేలేదు అని తన అంచనాల ప్రకారం అయకరాయుడుగారు చెప్పారు.

స్వంత బియ్యం తెప్పించుకొనవచ్చును
రివెన్యూబోర్డువారి ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 11:—

రివెన్యూబోర్డు (సివిలు సప్లయిసు) శాఖవారు యిట్లు ప్రకటించిరి:—

బియ్యం రేషనింగు అమలు జరిగిన పిమ్మటగూడ మదరాసునివాసులు తమ యిరవు అదనపు జిల్లాలలో తమ స్వంతబియ్యం దిగుమతి చేసుకొనే అవకాశం యిచ్చుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. 1948 సెప్టెంబరుమాసానికి మాత్రం యిదివరకు మరతులపైనే రెండు బస్తాలలో నాల్గుమణుగులకు మించకుండా బియ్యం తెప్పించుకోవచ్చును.

1948 అక్టోబరునుండి ఈ దిగుమతి యేర్పాటులు అమలు జరుగును. అదనం పండే జిల్లాలనుండిగాని, అనుమతించబడిన యింకేస్థలంనుండిగాని తమ స్వంత భూములనుండి బియ్యం తెప్పించుకోదలచినవారు ముందునెలలోనే మదిగాను రేషనింగు ఆఫీసరుద్వారా భూములున్న జిల్లాశిక్షకునికి దరఖాస్తు పెట్టుకోవలెను. ఇదివరకు తెలుపుతున్న సమాచారమేగాక, సూచింపబడిన ఫారము పూర్తిచేసి మరికొంత సమాచారం తెలుపవలెను దరఖాస్తుదారున కెంత బియ్యం దిగుమతి చేసుకొనుట కర్హత గలదో రేషనింగు ఆఫీసరు నిర్ణయించి దరఖాస్తులో వ్రాసి కలక్టరుకి పంపును. దరఖాస్తుదారుని కుటుంబానికి మదరాసులో నాళురలతో సహా నెలకు ఎంతబియ్యం కావాలో అంత లేదా 4 మణుగులు ఏది తక్కువైతే ఆ పరిమితిని రేషనింగు ఆఫీసరు నిర్ణయించును. ఆ పరిమితిదరకే జిల్లాకలక్టరు అంగీకరించి ఎగుమతికి పెర్మిటు యిచ్చును.

బియ్యం దిగుమతి చేసుకొనే గృహస్థులకు రేషనుకార్డులు యివ్వబడును, కాని రేషనింగు ఆఫీసరు అనుమతించువరకు మదరాసులో బియ్యం కొనుక్కోరాదని విధించబడును. ఇంకో విధంగ బియ్యం దొరకనపుడే నెల కెంత బియ్యం సప్లయి పొందుటకు అర్హతయున్నదో తెలుపు రికార్డుగా ఆరేషను కార్డు ఉపయోగపడును. 4 మణుగులకు, అనగా నెలకు 2 బస్తాలకు మించి రేషను పొందుటకు అర్హత యున్నపుడు, లేదా స్వంతభూములనుండి బియ్యం ఏ కారణంచేతనైనా రానపుడు, గృహస్థు సర్కిలు ఆఫీసరుకి దరఖాస్తు పెట్టుకుంటే, కార్డుపైగల కొనరాదు నిషేధం తొలగించి, అదనంగా కావలసిన సరకో పూర్తిరేషనో తాత్కాలికంగా చెప్పించుకొనుటకు, అతను అనుమతించును. రెండో తరగతివారికి (అనగా స్వంతబియ్యం ఒక నెలలో రానివారికి) వచ్చేనెలలో దిగుమతి పెర్మిటుకి దరఖాస్తు పెట్టినపుడు, తొలినెలలో మదరాసులో రేషనుకార్డు ద్వారా కొన్న సరకు లెక్కించి, వచ్చేనెల దిగుమతి చేసుకొనేమొత్తంలో తగ్గించబడును. రేషనింగు అమలు జరుగు యితర ప్రాంతాలందుగూడ ఈ యేర్పాటులు కొనసాగును.

మదరాసు రాష్ట్రీయ ఆహార సమావేశం

తిరుచునాపల్లి, సెప్టెంబరు 12:—

మదరాసురాష్ట్రంలో ఆహారపదార్థాల సమస్యను గురించి ఆలోచించడానికి నేడు తిరుచునాపల్లిలో మ్యునిసిపలు పల్లికూటములో ఒక సమావేశం జరిగింది. ఈ సభకు అన్నిజిల్లాలనుంచిన్నీ ప్రతినిధులు వచ్చారు. రామస్వామినాయకరుగారు సభను తెరిచారు. డాక్టరు మాధురాంగారు ప్రతినిధులకు స్వాగతమిచ్చారు. ఈ సభకు డాక్టరు కృష్ణస్వామిగారధ్యక్షతవహించవలెనన్న తీర్మానమును హర్షధ్వనులతో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అధ్యక్షుడు రెండు గంటలసేపు ఉపన్యసించాడు. ఈవాళ సాయంకాలం మళ్లీ సభ జరుగుతుంది. అపుడు తీర్మానాలను గురించి సభ్యులు చర్చిస్తారు.

అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటర్లు

మదరాసు, సెప్టెంబరు 13:—

పోలీసుప్రాసిక్యూటింగు ఇన్స్పెక్టరులను, సబుఇన్స్పెక్టరులను, అసిస్టెంటుపబ్లికు ప్రాసిక్యూటరు లనుపేరన వకీళ్లలోనుండి నియమించుటకు 1939 ఏప్రిలులో ప్రభుత్వంవారు నిశ్చయించిరి. ఈ పద్ధతి 10 జిల్లాలలో సంతృప్తికరంగా అమలు జరిగింది. యితర జిల్లాలలో గూడ యీ పద్ధతి అనుసరించుటకు ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. మదరాసునగరంలో యీ పద్ధతి కొద్ది మార్పులతో వెంటనే అమలు జరుపబడును.

కర్టెలవర్తకులకు హెచ్చరిక

మదరాసునగరంలో కర్టెలవర్తకులు కొనని, యితరులు గాని బయటివూర్లనుండి రైల్వేవాగనులలో వంటచెరకు తెప్పించుకొనే అలవాటున్నచో నెలకు యెన్ని వాగనులు యెక్కడనుండి తెప్పించుకుంటున్నారో తమకు 15 తే. లోగా తెలుపవలసిందిగా కోరుచు మదరాసు కలక్టరుగారు ఒక ప్రకటన గావించిరి. అది ఈ పత్రికలో వేరొకచో గలదు. అట్లా తెలుపనివారికి యికముందు వాగనులు లభించుట కష్టమని హెచ్చరింపబడుచున్నారు.

రష్యాలో జర్మనుల స్థితి
(1 వ పేజి తరువాయి)

జర్మనుసేనలు దారితెన్ను గానక కల్లోలమై పోయెను. ఆరోజు 600 మంది జర్మనులు గాయపడిరి. 200 లారీలు, మందుగుండు సామాను, సరంజామా, రవ్వలవశమయ్యెను దక్షిణాన 40 ప్రదేశములు పట్టుపడెను. ఒకప్రదేశములో చెయ్యి కైలుపెట్టెలు దొరికెను. ప్లాస్కీప్రదేశమునకై పోరులో ఒక జర్మనుసైనికదళము తుడిచిపెట్టుకు పోయెను. బ్రియాంస్కునకు ఉత్తరమున బిజెల్ తో కూడా 60 ప్రదేశములు మనవశమయ్యెను. 700 జర్మనులు నిహతులైరి. ఖార్కోవ్‌కు పైరృతిన ఒక రంగమందు శత్రువుల 14 తిరుగుదాడులను రష్యనులు జయప్రదముగా సాగనియ్యలేదు.

బరోపా స్వేచ్ఛకు తపిస్తోంది

ప్రవాదా సంపాదకుడు విక్టరాల్ వ్రాసిన వ్యాసమున మాస్కో రేడియో ఇటుల ప్రసారముచేసెను. దాస్యమునందు మ్రగ్గుచున్న బరోపాఖండవాసులు స్వేచ్ఛకై పరితపించుచున్నారు. ప్రాచ్యదిశపై తమ దృక్కుల నిగిడ్చిరి ప్రాచ్యదిశయందే హిట్లరుకు గర్వభంగమై అతనిప్రతిష్ఠ శిథిలమగుచున్నది. రష్యనుసేనలు కొట్టిదెబ్బలు లెక్కమీరినవి. ఇటలీశరణాగతికి దీనికి సన్నిహిత సంబంధమున్నది. సోవియట్ రంగమున నిమగ్నమైయున్న జర్మనుసేనలనుంచి సహాయము పచ్చుట కల్లయని ఎంచియే బొడాగ్లియో యుద్ధవిరామసంధికి ఒడంబడెను. తనసైన్యము సగూడా అతడు నమ్మజాలకపోయెను. ఇక పశ్చిమబరోపానంచి మాత్రము హిట్లరు కనవేసల రప్పించవలెను. ఇట్టిపరిస్థితులలో టు పశ్చిమదిశనుండియు ఇటు దక్షిణదిక్కునుండియు గూడా జర్మనీపై దెబ్బతీయుట కుఅదను ఏర్పడినది

స్టాలినోప్రాంతాన పోరువివరం

మాస్కో, సెప్టెంబరు 12:—

నేటి అర్ధరాత్రి సోవియట్ ప్రకటన:—

సెప్టెంబరు 12 వ తేదీన స్టాలినోకు పశ్చిమాన వైరృతిగా 6 మొదలు 18 మైళ్లవరకూ రష్యనుసేనలు దాడిసాగించినవి. స్టెరికెర్మంచికి జిల్లా మధ్యప్రాంతంతోబాటు 50 నివాసస్థలములు మనకు దక్కినవి. ప్రెలూకీ రంగంలో 5 మొదలు 12 మైళ్లవరకు మనసేనలు ముందంజవేసినవి. గడియాన్ పట్నంతోబాటు 70 నివాసస్థలములను ఆక్రమించితిమి. సెజన్ దిశన 6 మొదలు 7 మైళ్ల వరకు పురోగమించితిమి. 60 పైగా నివేశనస్థలములు చేజిక్కెను. రోస్లావల్ వైపున 4 మొదలు 5 మైళ్ల వరకు మనసేనలు ముందుకు పోయెను బ్రియాంస్కు ముఖంగా 2½ మొదలు 3½ మైళ్ళవరకు మనసేనలు పోయినవి, 40 నివాసస్థలములను, కొన్ని రైల్వేస్టేషన్లను పట్టుకొంటిమి. అందొకటి బ్రియాంస్కుకు పూర్వాన 22 మైళ్ళ దూరమునసే యున్నది. ఖార్కోవ్‌కు వైరృతిన 2 మొదలు 2½ మైళ్ల వరకు పురోగమనము సాగెను. మిగతా రంగములలో మన ఫిరంగులు పరస్పరము కాల్పులుకొనిరి. శనివారంనాడు 74 శత్రుస్థానములు నష్టమయ్యెను. 28 విమానాలు కూల్చబడెను.

బెర్లిన్ రేడియో కథనం

సెవస్కీ, బ్రియాంస్కులమధ్య రష్యను ఫిరంగిదళము, ఆశ్వికదళము జర్మను శ్రేణుల భగ్నమొనర్చే ముందుకు జొచ్చెను.

పండిత కృష్ణానందాచారిగారు

మదరాసు, సెప్టెంబరు 13:—

అ. భా. ఆర్య సేవాసంఘం (ఢిల్లీ) ప్రముఖులగు పండిత కృష్ణానందాచారిగారు ప్రస్తుతం మదరాసు వచ్చినది. భా. హిందీ ప్రచారసభయందు బసచేసియున్నారు. వీరు సంస్కృత హిందీ పండితులు, హటయోగ ప్రవీణులు. వీరు గతనెలలో కర్నాటదేశమందు సంచారంచేసి, హటయోగ ప్రదర్శనములు గావించి మెప్పుబడసిరి.

ఆంధ్రవిజ్ఞాన సమితి

పై సమితి యాజమాన్యమున 14 వ తేదీ సాయంకాలం 6 గంటలకు సమితిభవనమున ఇంటరుమీడియేట్ విద్యార్థుల ఉపయోగార్థము విద్వాన్ సింగరాజు రామానుజశాస్త్రిగారు "అభిషిక్త రాఘవము — నాటకరచన" ను గురించి ఉపన్యసింతురు. త్యాగరాజారావునాయుడుగారు అధ్యక్షతవహింతురు.

రాకపోకలు

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు నిన్న రాత్రి తంజావూరుకు, రివిన్యూబోర్డు సభ్యులు ఇ సి. ఉడ్ గారు బళ్ళారికి, కారాగృహముల ఇన్స్పెక్టరు జనరలు జి. యస్. గిల్ గారు నీలమునకు వెళ్లిరి.

పెరంబూరులోని ఎం. ఎస్. ఎం. రైల్వే కార్మిక సంఘ కార్యకర్తలవారు గతవారం సమావేశమై అఖిల భారత రైల్వేమెన్స ఫెడరేషను జమల్పూరు సమావేశమందు ద ఇ. రైల్వే, నార్తు రైల్వేల కార్మిక సంఘములను కేంద్ర సంఘమునుండి తొలగించుచు గావించిన తీర్మానమును ఖండించుచు, వేరొక మహాసభను జరిపి వాటి నిచ్చర్చొనవలసిందిగా కోయుచు తీర్మానించిరి.



పెట్టెందు "ఎ-1" లెస్యులేటరు

16" దృఢమైన కీలెవ్‌గడియారం. యంత్రాలకి దుమ్ము, వెన్ను తగలకుండా లోపలింట్లో ఏర్పాటుచేయబడినది. నికిల్ సిల్వరోలేదు, కోమన్ లేక అరలిక్ అంకెలు గలది ... రు. 45

16 సైజు "ఎ-1" లెస్యులేటరు.

వెస్టెండు వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

WEST END WATCH CO.,
BOMBAY CALCUTTA

ఫౌన్‌టెన్ కలములు
నాణ్యమైన రకం
సరసమైన ధరలకు లభించును.
అన్నిటికి 14 క్యా॥ బంగారు పాలీలు అమర్చబడినవి.

"యాక్టివు"
స్టడ్ యంత్రముగల సెల్ఫుఫిలింగు కలము
మేజర్ రు. 25/- మైనర్ రు. 19/8

"కామెలా"
అందమైన కలం. మామూలు మోస్తరు నలుపు లేక మెరిసిపోయే గోధుమవన్నె రంగులు కలవి.
రూ. 17/8

"అక్వా"
సిరా కనబడేగొట్టము. రకరకాల అందమైన రంగులు గలవు
రూ. 35/-

"రోవర్"
మామూలురకం. గోధుమవన్నె, నలుపుకలిసిన రంగు
రూ. 16/8

పి. ఆర్. అండ్ సన్సు, లిమిటెడ్.,
మద్రాసు — ఉదకమండలం.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా
ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.
టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

సరాఫుమల్స్
వజ్రములు
నమ్మకమైన సగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Preatrika Pss, 7, Thambu Chetty Street, Madras.